


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు

11

# క్షేత్రస్థాయిలో తనిఖీలు



- నవంబర్ నుంచి పర్యటనలకు వస్తున్నా
- ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం
- పాలనలో సుస్థిర విధానాలు అమలు చేస్తాం
- ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్తస్థాయిపై సమీక్షలో చంద్రబాబు

3

ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెలనుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానన్నారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్తస్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# దేశం.. గర్వించేలా..!

- సమష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్
- రాష్ట్ర ప్రజలంతా గర్వించే సమయమిది..
- 20లక్షల ఉద్యోగాల సాధనకు నిరంతరం కృషి
- ఇక ప్రతివారం ప్రాజెక్టు అనౌన్స్‌మెంట్లు ఖాయం
- 17నెలల్లో ఇన్వెస్టిమెంట్ అట్రాక్ట్ స్టేట్‌గా ఏపీని నిలపాం
- రాష్ట్రానికి రావొద్దంటూ గూగుల్‌కూ మెయిళ్లు పెట్టారు
- వైసీపీతో రాష్ట్రానికి చేటు.. ఆ పార్టీతో అంతా విధ్వంసమే
- మీడియా సమావేశంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్



4

చరిత్ర సృష్టించాలన్నా, తిరగరాయాలన్నా కేవలం చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "2014-19 నడుమ ఇండియా లార్జెస్ట్ ఆటోమోటివ్ ఎఫ్‌డిఐ కియాను చంద్రబాబు తీసుకొచ్చారు. ఇప్పుడు ఆ చరిత్రను తిరగరాస్తున్నాం. ఇండియా సింగిల్ లార్జెస్ట్ ఎఫ్‌డిఐ ఇన్వెస్టిమెంట్ ఇన్ హిస్టరీ, ఏపీలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుంది. అమెరికా వెలుపల గూగుల్ లార్జెస్ట్ డేటా సెంటర్ ఇది. అనేక దేశాలు, రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఏపీకి వెళ్తేనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' వల్ల పెట్టుబడి పెట్టగలం, ఇబ్బంది ఉండదని గ్రహించి రాష్ట్రానికి వచ్చారు. గూగుల్ రాక ఏపీ గెలుపు కాదు, భారతదేశం గెలుపు. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిన విధంగానే... ఇప్పుడు గూగుల్ విశాఖ రూపురేఖలు మార్చబోతోందన్నారు.



2

## పొదుపు పండుగకు
# ప్రధాని రాక


- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకకు మోదీ హాజరు
- కర్నూలు భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు
- రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించనున్న ప్రధాని
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ

జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరాభారాన్ని తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్థించడమే కాదు, జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలు ఎంతమేర లబ్దిపొందుతున్నారో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించింది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. 'దసరానుంచి దీపావళి వరకు' అంటూ 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరిట నిర్వహించిన ప్రచారాన్ని.. 16న కర్నూలులో పొదుపు పండుగ జరుపుతోంది. కారక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న నేపథ్యంలో.. సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో ఇప్పటికే 15రోజులుగా భారీ ఏర్పాటు చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్‌పోస్టు సమీపంలో నిర్వహిస్తోన్న భారీ బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారు. సభకు హాజరయ్యే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగమూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో పర్యటిస్తున్నారు.

# గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- ప్రధాని నరేంద్రమోదీ పర్యటనపై ముఖ్యమంత్రి పిలుపు
- సభా ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- మంత్రులు, కూటమి నేతలకు సీఎం దిశానిర్దేశం

ప్రగతి పథాన ఏపీ పరుగులు తీసేందుకు ఇతోధిక సహకారం అందిస్తోన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను దిగ్విజయం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. బుధవారం మంత్రులు, రెండు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. "రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దాం. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయి. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోంది" అని చంద్రబాబు నేతలకు పిలుపునిచ్చారు.



5






విశాఖలో గూగుల్ భారీ పెట్టుబడులను ఉటంకిస్తూ సీఎం చంద్రబాబు ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. 'వైజాగ్'లో గూగుల్ లోగో ఉండేలా 'జి'ని డిజైన్ చేసి ట్వీట్ చేయడం వైరలవుతోంది.

## లోపలి పేజీల్లో..



పొట్టిశ్రీరాములు స్మృతి వనంలో ఏర్పాటు చేయబోయే 'స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్' నమూనాను పరిశీలిస్తున్న సీఎం.



6

## ఒకే లక్ష్యం..
# ఏపీ నెంబర్ వన్

- కూటమి ప్రభుత్వ సత్సంకల్పమిదే..
- మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు
- గూగుల్‌తోపాటు డీలర్ షిప్‌లు కూడా ముఖ్యమే
- బుల్డోజర్లు.. అప్పుడు కూల్చడానికి.. ఇప్పుడు నిర్మాణానికి
- మంగళగిరిలో టాటా హిటాచీ షోరూం ప్రారంభించిన మంత్రి



# పొదుపు పండుగలో ప్రధాని

- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకకు మోదీ రాక
- కర్నూలు భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు
- రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించనున్న ప్రధాని
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ
- వారంనుంచి కర్నూలులో మకాం వేసిన మంత్రుల బృందం
- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గురువారం ప్రధాని పర్యటన

అమరావతి (చైతన్య రథం): జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరానుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట ఈ ప్రచారాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ.8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని అంచనా. ఈ క్రమంలో ప్రధాని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

### జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం...
### సభకు భారీ ఏర్పాట్లు

జీఎస్టీ 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగనుంచి భారీఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రచారంలో భాగమైంది. మండలస్థాయి మొదలుకుని జిల్లాస్థాయి వరకు పెద్దఎత్తున జీఎస్టీ సంస్కరణలపై కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విద్యాసంస్థల్లో కూడా జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్దిని ఇంటింటికి తిరిగి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా... కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏస్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాలవారీగా, జిల్లాలవారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకు పైగా ఈవెంట్లను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు. సభకు వచ్చేవారికి భోజన సౌకర్యం మొదలుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాలనుంచి భారీఎత్తున ప్రజలు సభకు వస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలుకాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.



### ముఖ్యమంత్రి మానిటరింగ్...
### మంత్రుల మకాం

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు.

సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారంనుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ.. సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం నుంచి కర్నూలులోనే మంతులు ఉన్నారు.

### రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారీఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ.13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు,కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ.9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ.1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. ఇక రూ.2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు.

### అభివృద్ధి కార్యక్రమాల వివరాలివీ:

రూ.2886 కోట్లతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ ట్రాన్సమిషన్ వ్యవస్థకు శంకుస్థాపన. రూ.4922 కోట్లతో నెలకొల్పనున్న ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ శంకుస్థాపన. రూ.493 కోట్లతో ఏర్పాటు చేయనున్న కొత్త వలస -విజయనగరం మధ్య 4వ లైన్‌కు శంకుస్థాపన. రూ.184 కోట్లతో పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్‌లైన్‌కు శంకుస్థాపన. రూ.964 కోట్లతో సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారికి శంకుస్థాపన. రూ.82కోట్లతో నిర్మించిన రేణిగుంట -కడప -మదనపల్లె రోడ్డు ప్రారంభం. 286కోట్లతో నిర్మించిన కడప -నెల్లూరు -చునియంపల్లి రోడ్డు ప్రారంభం. రూ.70కోట్లతో నిర్మించిన కనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం. రూ.98కోట్లతో గుడివాడ - నూజివీడు వద్ద 4-లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం. కల్యాణదుర్గం - రాయదుర్గం -మొలకలమూరు రూ.13కోట్ల రోడ్డు ప్రారంభం. పీలేరు నుంచి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం -రూ.593 కోట్లు. నిమ్మకూరులోని బెల్‌లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం -రూ.362 కోట్లు. చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం -రూ.200 కోట్లు. కొత్తవలస -కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం -రూ.546 కోట్లు. శ్రీకాకుళం- అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం - రూ.1730 కోట్లు.

### ప్రధాని పర్యటన ఇలా..:

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు.అనంతరం ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు.

చైతన్యరథం

# ఇక క్షేత్రస్థాయిలో తనిఖీలు

- నవంబర్ నుంచి తనిఖీలకు వస్తున్నా
- ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం
- పాలనలో సుస్థిర విధానాలు అమలు చేస్తాం
- ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్తస్థాయిపై సమీక్షలో చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెలనుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్తస్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22 నుంచి నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజలనుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సీఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సీఎం సూచించారు.

## వన్ గవర్నమెంట్ - వన్ సిటిజన్ విధానంతో ప్రభుత్వ సేవలు

వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్తస్థాయిని అంచనా వేస్తామని సీఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సీఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సీఎం సూచించారు.

## సాంకేతికతతోనే రాజకీయ కుట్రలు బట్టబయలు

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. పీపీపీ ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతోపాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు.ఇప్పుడు నకిలీమద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

# జి ఫర్ గూగుల్!

## సీఎం చంద్రబాబు ఆసక్తికరమైన ట్వీట్


అమరావతి (చైతన్య రథం): గూగుల్ భారీ పెట్టుబడులను ఉటంకిస్తూ సీఎం చంద్రబాబు బుధవారం ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. వైజాగ్ పేరులో గూగుల్ లోగో ప్రతిబింబించేలా డిజైన్ చేసిన పోస్టర్‌ను ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి.. వైజాగ్ స్పెల్లింగ్‌లోని జి ప్లేస్‌లో గూగుల్ లోగోను చేర్చి సముద్రతీరాన్ని బ్యాక్ గ్రౌండ్‌లో ఉంచి పోస్టర్ విడుదల చేశారు.

15 బిలియన్ డాలర్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్ పెట్టుబడితో దేశంచూపు వైజాగ్ వైపు ఉందన్న అర్థం ప్రతిబింబించేలా వైజాగ్‌కు గూగుల్ అంటూ... వైజాగ్ పేరును, గూగుల్ లోగోను పోస్ట్ చేసి సీఎం చంద్రబాబు ఆసక్తి రేకెత్తించారు. వైజాగ్‌కు గూగుల్‌పై ముఖ్యమంత్రి ట్వీట్ వైరల్‌గా మారింది.




# సురక్షా యాప్‌తో.. స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

- బెల్టు దుకాణాల్లో విక్రయిస్తే బెల్టు తీయండి
- ఎక్సైజ్ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు చేపట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. మద్యం బాటిళ్లపై బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించారు. బుధవారం ఆర్టీజీఎస్‌లో నిర్వహించిన సమీక్షలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గతంలో మద్యం దుకాణాలను డిజిటలైజ్ చేయలేదని అందుకే క్రిమినల్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నించారన్నారు. బిచ్చగాడు చనిపోయినా దానిని మద్యం కేసుగా మలిచే ప్రయత్నం చేశారని సీఎం ఆక్షేపించారు. మద్యం కుంభకోణంలో ఉన్న వ్యక్తులు దీనిని రాజకీయం చేసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధపడ్డారన్నారు. గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాల ద్వారా విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే దీనికోసం చట్టాన్ని కూడా సవరించడానికి సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెల్టు దుకాణాల నిర్వహణలో ఏ పార్టీవారున్నా వదిలిపెట్టేది లేదని సీఎం హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బార్ కోడ్ స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేసేలా అవగాహన పెంచాలని సీఎం సూచించారు. స్కాన్ చేసిన వెంటనే వివరాలు తెలిసేలా డిజిటల్ బోర్డును కూడా మద్యం దుకాణాలవద్ద ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. బాటిల్ ధర, నాణ్యత, తయారీ వివరాలు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

## త్వరలో బీర్ బాటిళ్లకూ బార్‌కోడ్ పెట్టండి

రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌తో స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ నెల 13 నుంచి సురక్షాయాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. యాప్‌ను ఇప్పటి వరకూ 27 వేలమందికి పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాప్ ద్వారా 53,430మంది మద్యం బాటిళ్లను స్కాన్‌చేశాకే మద్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇందులో 50,394 బాటిళ్లకు సంబంధించిన వివరాలు అక్కడికక్కడే కొనుగోలు దారులకు తెలిశాయని వివరించారు. 1348 మంది సరైన సమాచారాన్ని ఎంటర్ చేయక పోవటంతో ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని 1248మంది స్కాన్ చేసినట్టు అధికారులు వివరించారు. లోకేషన్ ఆధారంగా వీటిని గుర్తించామని సీఎంకు తెలిపారు. యాప్ స్కాన్ ద్వారా చేస్తున్న విక్రయాల్లో ఒక్క నకిలీ మద్యం బాటిల్ కూడా వెలుగు చూడలేదని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం మరింత పకడ్బందీగా వ్యవస్థను తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే బీర్ బాటిళ్లకు కూడా బార్ కోడ్‌ను పెట్టాలని సూచించారు. యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి ఎక్కడా నకిలీ మద్యం లేకుండా చేయాలన్నారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

# దేశం గర్వించేలా..

- సమష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్
- రాష్ట్ర ప్రజలంతా గర్వించే సమయమిది..
- 20లక్షల ఉద్యోగాల సాధనకు నిరంతరం కృషి
- ఇక ప్రతివారం ప్రాజెక్టు అనౌన్స్‌మెంట్లు ఖాయం
- 17నెలల్లో ఇన్వెస్టిమెంట్ అట్రాక్ట్ స్టేట్‌గా ఏపీని నిలపాం
- రాష్ట్రానికి రావొద్దంటూ గూగుల్‌కూ మెయిల్లు పెట్టారు
- వైసీపీతో రాష్ట్రానికి చేటు.. ఆ పార్టీతో అంతా విధ్వంసమే
- మీడియా సమావేశంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): చరిత్ర సృష్టించాలన్నా,తిరగరాయాలన్నా కేవలం చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "2014-19 నడుమ ఇండియా లార్జెస్ట్ ఆటోమోటివ్ ఎఫ్‌డిఐ కియాను చంద్రబాబు తీసుకొచ్చారు. ఇప్పుడు ఆ చరిత్రను తిరగరాస్తున్నాం. ఇండియా సింగిల్ లార్జెస్ట్ ఎఫ్‌డిఐ ఇన్వెస్టిమెంట్ ఇన్ హిస్టరీ, ఏపీలో గూగుల్ 15బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుంది. అమెరికా వెలుపల గూగుల్ లార్జెస్ట్ డేటా సెంటర్ ఇది. అనేక దేశాలు,రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఏపీకి వెళ్తేనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' వల్ల పెట్టుబడి పెట్టగలం, ఇబ్బంది ఉండదని గ్రహించి రాష్ట్రానికి వచ్చారు. గూగుల్ రాక ఏపీ గెలుపు కాదు, భారతదేశం గెలుపు. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిన విధంగానే... ఇప్పుడు గూగుల్ విశాఖ రూపురేఖలు మార్చబోతోంది. ఇది కేవలం ఒక్క డాటా సెంటర్ గురించి మాత్రమే కాదు. కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఏఐకి సంబంధించి అనేక అనుబంధ కంపెనీలు విశాఖకు వస్తాయి. కొన్ని నివేదికల ప్రకారం దీనిద్వారా 25రెట్ల ఆర్థిక ప్రభావం ఉంటుంది. అలాంటి ఎకనమిక్ యాక్టివిటీ గూగుల్ చేయబోతోంది. ఈ ఒక్క పెట్టుబడివల్ల 1,88,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థపై ఐదేళ్లలో రూ.48వేలకోట్ల ప్రభావం చూపుతుంది" అని స్పష్టం చేశారు.

### గూగుల్ కోసం చట్టాల్లో సవరణలు చేశాం

సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖకు వచ్చినపుడు డాటాసెంటర్ స్థలం చూపించాను. నెల తర్వాత నేను అమెరికా గూగుల్ క్లౌడ్ లీడర్ షిప్‌ను కలిశాను. అనంతరం నవంబర్‌లో వారు ముఖ్యమంత్రి కలిశారు. ఆ సమయంలో గూగుల్ ప్రతినిధి బృందం ఏపీలో కాకుండా దేశంలోనే కొన్ని చట్టాలను సవరించాలని కోరారు. దీనిపై నేను అశ్వనీవైష్టవ్ దృష్టికి తీసుకెళ్లాను. ఈ అంశంపై ముఖ్యమంత్రి పలుమార్లు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ప్రధాని మంత్రిని గూగుల్ పెట్టుబడిపై రెండుసార్లు కలసి చర్చించిన తర్వాత చట్టాల్లో అవసరమైన సవరణలు చేశారు. అందువల్లే ఇంతపెద్ద ఇన్వెస్టిమెంట్ ఏపీకి, భారతదేశానికి వచ్చింది. ఐటి సెక్రటరీ భాస్కర్, కార్తికేయ మిశ్రావంటి సీనియర్ అధికారులు ఈ ప్రాజెక్టు కోసం గ్రౌండ్ వర్క్ చేశారు. అందరం కలసికట్టుగా సమన్వయంతో పనిచేసి విశాఖపట్నానికి ఈ భారీ పెట్టుబడి తెచ్చాం. ఏపీ సాధించింది. భారతదేశం సాధించింది. ఇది అందరం గర్వపడాల్సిన సమయం. ఈరోజు ప్రపంచమంతా భారతదేశం గురించి మాట్లాడుతోంది. భారీ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్‌కు ఎలా వచ్చిందని చర్చించుకుంటోంది" అని లకేష్ ఉత్సాహంగా ప్రకటించారు.

### అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం

"మా లక్ష్యం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ. కియా మోటారుతో అనంతపురాన్ని మొబిలిటీ వ్యాలీగా చేసి చూపించాం. నార్త్ అనంతపురం, కర్నూలులో ఇప్పటికే పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ పెట్టుబడులు వస్తున్నాయి. కర్నూలులో రెండు కొత్త సిమెంట్ ఫ్యాక్టరీలకు అనుమతులిచ్చాం. మరో అయిదారు సిమెంట్ ఫ్యాక్టరీలు తెస్తాం. చిత్తూరు, కడప జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే అనేక పెట్టుబడులు వచ్చాయి. నెల్లూరు జిల్లా శ్రీసిటీలో మా ప్రభుత్వం వచ్చాక అనేక పెట్టుబడులు తీసుకువచ్చాం. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టింది. ఇప్పటికే దేశంలో 50శాతం ఏసీలు ఏపీలో తయారవుతున్నాయి. డైకిన్, బ్లూస్టార్ విస్తరణకు వెళు
న్నారు. అవి పూర్తయితే 80శాతానికి చేరుకునే అవకాశం ఉంది. స్పేస్ సిటీ రావాలన్న ఉద్దేశంతో ఇండియా స్పేస్ ఎక్స్ సంస్థ స్కై రూట్‌కు 300 ఎకరాలు, ఎకరా 5 లక్షలకు ఇచ్చాం. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సిబిజిపై పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ వస్తోంది. జనవరినుంచి క్వాంటమ్ కంప్యూటర్‌కు సంబంధించి ఎకో సిస్టమ్ ఇక్కడకు తీసుకువస్తున్నాం. ఉభయగోదావరి ఆక్వా పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. డిఫెన్స్ సంస్థలను తీసుకువస్తున్నాం" అని లోకేష్ వివరించారు.

### ఉత్తరాంధ్రకు భారీఎత్తున పెట్టుబడులు

"ఉత్తరాంధ్రకు భారీఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ ఇండియా లార్జెస్ట్ స్టీల్ ప్లాంట్, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, రహేజావంటి నిర్మాణసంస్థలు, మెడికల్ డివైస్, ఫార్మా సంస్థలు వచ్చాయి. అన్ని ప్రాంతాలను సమగ్రాభివృద్ధి చేసి 2024నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. క్లస్టర్ బేస్డ్ విధానంలో వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్‌తో ముందుకెళ్తున్నాం. 100 కి.మీ.ల పరిధిలో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. ప్రధాన సంస్థల అనుబంధ యూనిట్లన్నీ ఆ చుట్టుపక్కల వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. హారిజంటల్ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్, ఎక్విప్‌మెంట్, టెస్టింగ్‌వంటివాటికి ప్రాధాన్యతనిస్తున్నాం. అందుకే జోన్‌లవారీగా అభివృద్ధి చేస్తున్నాం. క్లస్టర్ బేస్డ్ అప్రోచ్‌తో ముందుకెళ్తున్నాం" అని లోకేశ్ పేర్కొన్నారు.

### ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా గ్రేటర్ విశాఖ

గ్రేటర్ విశాఖ ఎకనమిక్ కారిడార్‌ను ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి, ఇంటిగ్రేటెడ్ ప్రణాళికలు (ఎయిర్ పోర్టు, రైల్వే, రహదారులు) రూపొందిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి 30ఏళ్లు పడితే, పదేళ్లలోనే విశాఖను అదేతరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. విశాఖ, అమరావతి, రాయలసీమ ఎకనమిక్ కారిడార్‌లను ప్రపంచస్థాయి అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. దీనిపై ముఖ్యమంత్రి స్పష్టత ఇచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీ నెం.1గా నిలబడుతుంది. ఎంఓయులను పట్టించుకోకుండా నేరుగా ఎగ్జిక్యూషన్‌కే వెళ్తున్నాం. ఆర్సెలర్ మిట్టల్‌తో ఇప్పటికీ ఎంఓయు లేదు. నవంబర్‌లో భూమిపూజ చేస్తున్నాం. టీసీఎస్‌కు ఎంఓయు లేకపోయినా నవంబర్‌లో ప్రారంభించబోతున్నామని లోకేష్ స్పష్టం చేశారు.

### ఐటి రంగంలో 5 లక్షల ఉద్యోగాలు

"రాష్ట్రానికి వచ్చే ప్రాజెక్టులపై నిరంతరం ఫాలోఅప్ చేస్తున్నాం. చాలామంది దావోస్ వెళ్లి ఏంచేశారని అడిగారు. దావోస్‌లో గూగుల్ క్లౌడ్ సిఇఓను ముఖ్యమంత్రి కలిశారు. నేను ముంబాయి వెళ్లినపుడు టీసీఎస్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో పలు ప్రాజెక్టుల పురోగతిపై చర్చించాను. పెట్టుబడుల కోసం క్రియాశీలకంగా, చురగ్గా ముందుకెళ్తున్నాం. టాప్ -10 ఇన్వెస్టర్స్ లిస్ట్ నా బ్యాగులోనే ఉంటుంది. ప్రతివారం వాటిని మా కార్యాలయం ఫాలోఅప్ చేస్తుంది. ప్రతి ప్రాజెక్టుకు ఒక వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటు చేశాం. రిలయన్ సిబిజి పరిశ్రమకు ఒకవారం అప్‌డేట్ రాకపోతే నేనే రంగంలోకి దిగుతున్నా. బాబు సూపర్ 6 తొలి హామీ 20 లక్షల ఉద్యోగాలకు కట్టుబడి ఉన్నాం. ఈ లక్ష్యసాధనకు అహర్నిశలు కష్టపడుతున్నాం. ఒక్క ఐటి రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని చాలెంజ్‌గా తీసుకున్నాం. రాబోయేరోజుల్లో ప్రతివారం కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ ఉంటాయి. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు 17 నెలలు మంత్రులందరం కలసి పనిచేస్తున్నాం. అహర్నిశలు కష్టపడుతున్నాం. 2019-24 నడుమ ఎవరూ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చేవారు కాదు. వారి హయాంలో కేవలం విధ్వంసమే. మేం వచ్చాక 17 నెలల్లో ఇన్వెస్టిమెంట్ ఎట్రాక్ట్ స్టేట్‌గా ఏపీ మారింది. ఇందుకు ప్రధాన కారణం డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ కారణం. ఢిల్లీలో ప్రధాని మోడీ, ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కలసికట్టుగా కృషి చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు తేగా, ఒక్క ఫోన్ కొడితే ఏపీలో అమలు చేస్తారనే నమ్మకం వారిలో కలిగింది. లేబర్ రిఫామ్స్‌ను కేవలం 15రోజుల్లో చేసి చూపించాం. మేం అనుకున్నది సాధించాలంటే ప్రజల సహకారం చాలా అవసరం. ఏపీని అన్నిరంగాల్లో నెం.1గా చేసేందుకు ప్రజలు మాతో కలసిరావాలని మంత్రి లోకేష్ కోరారు.

---

## దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త కలాం

### ఐటీ మంత్రి నారా లోకేష్ నివాళి

అమరావతి (చైతన్య రథం): భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఘన నివాళి ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "సామాన్య కుటుంబంనుంచి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగారు. 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా కీర్తి గడించారు. రాష్ట్రపతి పదవికే వన్నె తీసుకువచ్చిన అబ్దుల్ కలాం.. తన ప్రసంగాలతో యువతలో స్ఫూర్తి నింపారు. అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం. ఎందరికో ఆదర్శంగా నిలిచిన అబ్దుల్ కలాం సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం" అంటూ నారా లోకేష్ పేర్కొన్నారు.



## సమాజ హితమే ఆంధ్రజ్యోతి లక్ష్యం


### 23ఏళ్ల అక్షర ప్రయాణానికి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్య రథం): అక్షరమే ఆయుధంగా,సమాజ హితమే లక్ష్యంగా వేమూరి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సాగుతోన్న అక్షర ప్రయాణానికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈమేరకు బుధవారం ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "వేమూరి రాధాకృష్ణ వెలిగించిన ఆంధ్రజ్యోతి దినదిన ప్రవర్ధమానమై 23 ఏళ్లు, నిజాన్ని నిర్భీతిగా చూపించడంలో దమ్మున్న ఛానల్‌గా పేరుగాంచిన ఏబీఎన్ ప్రారంభమై 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు. హృదయాలను కదిలించే మానవీయ కథనాలు, అవినీతిపరుల పాలిట సింహస్వప్నంలాంటి పరిశోధనాత్మక కథనాలు, నిక్కచ్చి రాజకీయ విశ్లేషణలతో తెలుగు వీక్షకులకు అభిమాన పత్రికగా ఆంధ్రజ్యోతి, ఇష్టపడే ఛానల్‌గా ఏబీఎన్ నిలిచాయి. వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు" అని లోకేష్ పేర్కొన్నారు.

# గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- ప్రధాని నరేంద్రమోదీ పర్యటనపై ముఖ్యమంత్రి పిలుపు
- సభా ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- మంత్రులు, కూటమి నేతలకు సీఎం దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): ప్రగతి పథాన ఏపీ పరుగులు తీసేందుకు ఇతోధిక సహకారం అందిస్తోన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను దిగ్విజయం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం ప్రధాని మోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనకు వస్తోన్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు బుధవారం మంత్రులు, రెండు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దాం. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయి. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోంది. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు ఢిల్లీలో గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నాం. ఇది చారిత్రాత్మక నిర్ణయం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడింది. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉంది. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చింది. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. విభజనతో ఎదుర్కోన్న ఇబ్బందులకంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. పాలనాపరంగా అనేక తప్పులు చేశారు. వాటిని సరి



చేయడానికే చాలా సమయం పట్టింది. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్‌లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశాం. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దాం" అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ట్ జెన్ సంస్కరణలపై నెలరోజులుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. "రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నాం. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయి. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుంది. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తాం. తిరుపతి, శ్రీశైలం, గండికోటలాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనమంతా పనిచేయాలి. గురువారం ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. గ్రామ స్థాయినుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో సభను విజయవంతం చేయాలి. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలి. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి మహర్దశ రాబోతోంది. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠమున్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. టెలికాన్ఫరెన్సులో గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని మంత్రులు, నేతలు ప్రశంసించారు.



## పొట్టి శ్రీరాములు విగ్రహ నమూనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తులో నిర్మించనున్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహ నమూనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన నమూనాలను సీఎం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో 6.8 ఎకరాల్లో ప్రభుత్వం పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3న మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి నాటికి స్మృతివనంలో 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్‌గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### శాస్త్ర సాంకేతిక రంగాలకు
## కొత్త మార్గం వేసిన కలాం

- జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్య రథం): మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఘన నివాళి అర్పించారు. అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగానే కాకుండా అరుదైన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. దేశ అణు, శాస్త్ర సాంకేతిక రంగాలకు సరికొత్త దిశను చూపించారని కొనియాడారు. పరిణతి, మానవతా విలువలను సమన్వయం చేసిన అసాధారణ వ్యక్తిత్వం ఆయన సొంతమని ఎక్స్ వేదికపై పెట్టిన పోస్టులో పేర్కొన్నారు.

# పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు

- పునర్వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు
- ఉద్యోగులకు పదోన్నతులతో నూతనోత్తేజం
- ఏపీ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ హర్షం
- పవన్‌కల్యాణను కలిసి కృతజ్ఞతలు

మంగళగిరి(చైతన్యరథం): ఏపీ పంచాయతీ వ్యవస్థలో సంస్కర ణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభపరిణామమని ఏపీ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ తెలిపింది. బుధవారం సాయంత్రం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు పవన్‌కళ్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్య వస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. నాలుగు గ్రేడుల పంచాయ తీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుంది. రూర్బన్ పంచాయతీలు గుర్తించిన వాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాం. ప్రజలకు మెరుగైన సేవలు అందిం చాలనే లక్ష్యంతోనే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకమన్నారు. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజ లకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నా మని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై ఉప ముఖ్యమంత్రి స్పందించి వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



# ఒకే లక్ష్యం.. ఏపీ నెం.1



- కూటమి ప్రభుత్వ సత్సంకల్పమిదే..
- మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు
- గూగుల్‌తోపాటు డీలర్ షిప్‌లు కూడా ముఖ్యమే
- బుల్డోజర్లు.. అప్పుడు కూల్చడానికి.. ఇప్పుడు నిర్మాణానికి
- రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- మంగళగిరిలో టాటా హిటాచీ షోరూం ప్రారంభించిన మంత్రి

మంగళగిరి (చైతన్య రథం): అన్ని రంగాల్లో ఏపీ నెం.గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటు చేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్‌కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకొచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్‌ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స్‌కవేటర్స్‌ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్ల అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది.

మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసే వారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎకోసిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చా. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయా. నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నా. ప్రభుత్వంకంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను" అని లోకేష్ ఉద్ఘాటించారు.

## మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని నన్ను చాలామంది కోరారు. అయినా ఇక్కడినుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పా. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరా. ఏకంగా నన్ను 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి నన్ను శాసనసభకు పంపించారు. ఈ రోజు సీఎం, డిప్యూటీ సీఎం, సహచర మంత్రులను కలిసి మంగళగిరి పని అంటే కాదని చెప్పేవారే లేరు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఇది బుల్డోజర్‌ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నాం. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్‌ను మంగళగిరిలో ఏర్పాటు చేస్తాం. ఎంత పని ఒత్తిడివున్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తాను. గూగుల్ ఎంత ముఖ్యమో డీలర్ షిప్ కూడా నాకు అంతే ముఖ్యం" అని లోకేష్ స్పష్టం చేశారు.

## గూగుల్‌తోపాటు డీలర్ షిప్‌లూ ముఖ్యమే

"డీలర్ షిప్‌వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్‌లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్‌కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబును చూసే నేను ఇది నేర్చుకున్నా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్ షిప్‌ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకో సిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్ షిప్‌లను కూడా మంగళగిరిలో ఏర్పాటు చేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటిని కోరుతున్నా. లక్ష్మీగ్రూప్‌ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి దాదాపు 6వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను" అని లోకేష్ అభినందనలు తెలిపారు.

## దేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం

"మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటా. దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా అభివృద్ధి చేస్తాం. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తాం. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నాను. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉంది. అన్ని రంగాల్లో ఏపీ నెం.1గా ఉండాలనేదే మా లక్ష్యమని లోకేష్ వివరించారు. అనంతరం ఎక్స్ కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె.వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.









# బాస్ విజన్‌తోనే భారీ పెట్టుబడులు

- వైసీపీకి తెలిసింది.. తన్ని తరిమేయడమే
- ప్యాలెస్ కట్టుకోవడం తప్ప.. పెట్టుబడులేవీ?
- 17 నెలల్లో మేం సాధించింది సమష్టి కృషితో..
- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారుతోనే ప్రగతి
- వచ్చేనెలలో మరిన్ని కీలక అనౌన్స్‌మెంట్లు
- గూగుల్‌తో కలసి ఏఐ నైపుణ్య శిక్షణ
- విశాఖలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు లక్ష్యం
- పేద విద్యార్థులకు మేలుకోరే పీపీపీ...
- స్పష్టం చేసిన ఐటీ మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): అపార రాజకీయ అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తోనే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తరలి వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. "విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేశాం. గూగుల్ డాటా సెంటర్ భారీఎత్తున బహుళ ఆర్థిక ప్రభావం చూపుతుంది. ఈ ప్రభావం 25 రెట్లవరకూ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇదంతా.. విజనరీ లీడర్‌వల్లే సాధ్యమైంది. మేము టీసీఎస్, కాగ్నిజెంట్‌లకు మాత్రమే ఎకరా రూపాయికి భూములిచ్చాం. ఇంకెవరికైనా ఇచ్చామని నిరూపిస్తే రాజీనామా చేస్తానని కౌన్సిల్‌లో చాలెంజ్ చేశా. ఆ రెండు సంస్థలు 25వేల ఉద్యోగాలు కల్పిస్తాయి. వాటివల్ల 15వేల కోట్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలు సాగుతాయి. వీటివల్ల యావత్ ఎకో సిస్టమ్‌లో మార్పు ఆవిష్కృతమవుతుంది. హైదరాబాద్‌లో రహేజాకు నాలెడ్జి సిటీ ఎందుకు అన్నారు. ఈరోజు అక్కడ లక్షమంది పనిచేస్తున్నారు. విమర్శకుల మాటవింటే అది వచ్చేది కాదు. చంద్రబాబు విజనరీ కనుకే పెట్టుబడులు రప్పించగలుగుతున్నాం. విజనరీకి, ప్రిజనరీకి తేడాను ప్రజలు గమనించాలి. చంద్రబాబు కృషివల్ల ఏపీ తలసరి ఆదాయం పెరిగింది. గతంలో విజన్ 2020 అమలుతో హైదరాబాద్ అనూహ్యంగా అభివృద్ధి సాధించింది. సైబరాబాద్, ఐఎస్‌బి, శంషాబాద్ ఎయిర్ పోర్టు విజన్‌తోనే సాధ్యమయ్యాయి. ఈరోజు తెలంగాణ ఆదాయంలో ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టుదే 12శాతం వాటా. ప్రిజనరీ లక్షణం.. వచ్చిన పెట్టుబడులు చెడగొట్టడం, తరిమేయడం" అని మంత్రి లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్ కాన్ఫరెన్స్ అనంతరం మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తు.. "డేటా సెంటర్‌తో ఏదో అయిపోతుందని ప్రచారం చేస్తున్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్‌పై వైసీపీ వాళ్లతో పిల్ వేయించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంటే.. వాళ్ల బాధేంటో నాకు అర్థం కావడం లేదు" అని లోకేష్ ఎద్దేవా చేశారు.

### వచ్చేనెలలో కీలక అనౌన్స్‌మెంట్స్

"నవంబర్‌లో మరికొన్ని కీలక అనౌన్స్‌మెంట్స్ ఉంటాయి. విమర్శకుల మాటలు పట్టించుకుంటే ఆనాడు హైదరాబాద్‌కు ఐఎస్‌బి వచ్చేది కాదు. ఈరోజు ఒక్క ఇన్వెస్టిమెంట్ పక్క రాష్ట్రానికి వెళుతుంటే నేనే రంగంలోకి దిగుతున్నా. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ అయితేనే వైబ్రంట్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. నవంబర్‌లో శుభవార్తలుంటాయి. గూగుల్ సంస్థ సౌత్ ఈస్ట్ ఏసియాలో పెట్టుబడి పెట్టాలని భావించినపుడు నేను వారిని అప్రోచ్ అయ్యాను. గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో సంప్రదించాను. కేంద్రం, రాష్ట్రాల్లో 3, 4 పాలసీ సమస్యలుంటే పరిష్కరించాం. ఏపీలో ఇప్పుడు డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. మేము ఇతర రాష్ట్రాలతో పెట్టుబడుల విషయంలో పోటీ పడుతున్నాం. గూగుల్ రాకతో భారత్ గెలిచింది. మేకిన్ ఇండియా పాలసీపై ప్రధాని సీరియస్‌గా పని చేస్తున్నారు. పరిశ్రమల కోసం ఇతర రాష్ట్రాలతో పోటీపడటంలో తప్పులేదు" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

### ఆనాడు ప్యాలెస్ తప్ప ఒక్క పెట్టుబడీ లేదు

"జగన్మోహన్‌రెడ్డి హయాంలో రూ.700 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు తప్ప రాష్ట్రానికి ఒక్క పెట్టుబడీ రాలేదు. మేంవచ్చాక టీసీఎస్, ఎఎన్‌ఎస్‌ఆర్, సత్వావంటి ఎన్నో పరిశ్రమలు తెచ్చాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేపట్టాం. ఆరోజు ఐటీ మంత్రిని పెట్టుబడుల గురించి అడిగితే కోడిగుడ్డు కథలు చెప్పారు. విశాఖ ఐటీ కంపెనీల ప్రతినిధులు కేవలం బస్సులు వేయమంటే అది కూడా చేయలేకపోయాడు. మేంవచ్చిన వెంటనే బస్సులు వేశాం. ఆయనకు డేటా సెంటర్ల గురించి ఏంతెలుసు? విశాఖలో వైసీపీ హయాంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెట్టారు. అప్పుడు కంపెనీ పేర్లు అడిగితే ఒక్క పేరు చెప్పలేకపోయారు. మేంకూడా వచ్చేనెలలో పార్టనర్ షిప్ సమ్మిట్ పెడుతున్నాం. అయితే ఆ సమ్మిట్ కోసం ఆగకుండా వేగంగా ముందుకెళుతున్నాం. గూగుల్ సంస్థ ఐదేళ్లలో 15 బిలియన్ల పెట్టుబడి పెడుతుంది. వారికి డేటా సెంటర్ పాలసీ ప్రకారం క్యాపిటల్ సబ్సిడీ ఇస్తాం. ఏపీఈఆర్‌సి నిర్ణయించిన టారిఫ్‌పై విద్యుత్ సబ్సిడీ ఇస్తాం" అని లోకేష్ స్పష్టం చేశారు.

### ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్..

ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికం. గూగుల్‌ను రప్పించేందుకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి మద్దతునిచ్చారు. విమానయాన పాలసీ, టెలికాం రెగ్యులేషన్ పాలసీల మార్పుతో ఈరోజు దేశవ్యాప్తంగా ఆయారంగాలు అభివృద్ధి సాధించాయి. జాతీయ ప్రయోజనాల విషయంలో కేంద్రంతో కలసి పనిచేశాం. ముమ్ముందు ఎంతో వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చాక విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకున్నాం. బీపీసీఎల్ రిఫైనరీకి శంకుస్థాపన చేయబోతున్నాం. వచ్చేనెలలోనే ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు భూమిపూజ చేయబోతున్నాం. 17 నెలల్లోనే ఇన్ని పనులు చేయగలిగాం. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ద్వారా ఎకోసిస్టమ్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. మెయిన్ హబ్ అమరావతిలో, నోడ్స్ మేజర్ సిటీల్లో పెట్టాం. సమర్థవంతంగా పనిచేసేందుకు యువ ఐఎఎస్ అధికారిని నియమించాం. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి మానిటర్ చేస్తున్నాం. నవంబర్‌లో టీసీఎస్ క్యాంపస్, డిసెంబర్‌లో కాగ్నిజెంట్ విశాఖకు వస్తున్నాయి. నిరంతర ఫాలో అప్‌తోనే ఇది సాధ్యమవుతోంది" అని లోకేష్ వివరించారు.

### గూగుల్‌తో కలసి ఏఐ నైపుణ్య శిక్షణ

రాష్ట్రంలోని యువతలో ఏఐ నైపుణ్యాలను పెంచేందుకు గూగుల్‌తోపాటు టీసీఎస్, కాగ్నిజెంట్‌తో కలసి పనిచేయాలని ఉన్నత విద్యాశాఖను ఆదేశించాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా ఇందుకోసం కృషిచేస్తుంది. ప్రాజెక్టులు తేవడంతోపాటు సమాంతరంగా స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తాం. ఇప్పటివరకు రాష్ట్రానికి 125 బిలియన్ డాలర్ల పెట్టుబడుల కమిట్‌మెంట్స్ వచ్చాయి. కొత్త పెట్టుబడులపై దృష్టి సారిస్తున్నాం. ఈనెల 18నుంచి 25 వరకు ఆస్ట్రేలియా వెళ్తున్నాం. కొందరు రాష్ట్రానికి రాకుండా చేసేందుకు గూగుల్‌వాళ్లకు మెయిల్స్ పెట్టారు. గతంలో సింగపూర్ పారిశ్రామికవేత్తలకూ ఇలాగే మెయిల్స్ పెట్టారు. అన్నిరంగాల్లో ఏపీని నెం.1 చేయాలన్నదే మా లక్ష్యం. గతంలో కంప్యూటర్ అన్నం పెడుతుందా? ఎయిర్ పోర్టుతో ఉద్యోగాలు వస్తాయా? అన్నారు. చంద్రబాబు.. బిల్ గేట్స్‌ను కన్విన్స్ చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. ఈసారి సెక్టార్‌లో మారింది. స్కేల్ పెద్దది. విద్యుత్ సంస్కరణల అమలుతో యూనిట్ 13 పైసలు తగ్గించడం ద్వారా రాష్ట్ర ప్రజలకు రూ.800 కోట్లు లబ్ధి చేకూరింది. ఇంకా విద్యుత్ చార్జీలు తగ్గుతాయి. టాలెంటెడ్ యూత్, ట్రాక్ రికార్డుగల ముఖ్యమంత్రి, చౌకధరతో రెన్యూవబుల్ ఎనర్జీ మా ప్రత్యేకతలు" అని లోకేష్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

### విశాఖలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు మా లక్ష్యం

"ఇటీవల విశాఖపట్నంలో సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్‌కు భూమిపూజ చేసింది. రాబోయే రోజుల్లో విశాఖపట్నంలో 6 గిగావాట్ల డాటా సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యం. ఇందుకోసం విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ పరిధిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. 2014లో చంద్రబాబు రెన్యూవబుల్ ఎనర్జీకి పునాదివేశారు. పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు వచ్చాయి. గత ప్రభుత్వం విశాఖలో వెయ్యి మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టును చంపేసి యూనిట్ 18 రూపాయల చొప్పున కొన్నారు. ఇప్పుడు గతంతో పోలిస్తే కేవలం 10శాతం మాత్రమేకొంటున్నాం. గత పాలకుల అసమర్థతవల్ల విద్యుత్ చార్జీలు పెరిగాయి. ట్రూడౌన్ మా విధానం. మాది నాయుడు 4.0 టీమ్...ఫ్లెక్సిబిలిటీ ఉండటంవల్లే కలసి పనిచేస్తున్నాం. మేం భారతదేశం గర్వపడేలా పని చేస్తున్నాం. గత ప్రభుత్వం పీపీఎలు రద్దు చేయడంతో ప్రజలు 9 వేలకోట్ల భారం మోయాల్సి వచ్చింది. వారి చర్యలతో పలు ఆర్థిక సంస్థలు ఏపీలో పెట్టుబడులు రిస్క్ అనే పరిస్థితి కల్పించారు" అన్నారు.

### పేద విద్యార్థులకు మేలు చేసేందుకే పీపీపీ

"మెడికల్ కాలేజీలను త్వరితగతిన పూర్తిచేసి పేద విద్యార్థులకు మేలు చేసేందుకు పీపీపీ విధానాన్ని తెచ్చాం. మెడికల్ కాలేజి అన్ని కట్టాలంటే ఆర్థికంగా ఇబ్బందులవల్ల ప్రభుత్వానికి సాధ్యం కాదు. అందుకే పీపీపీ విధానం తెచ్చాం. గతంలో పేద విద్యార్థులకు 42 శాతం సీట్లు ఇస్తే, పీపీపీ కళాశాలల్లో 50 శాతం సీట్లు నిరుపేదలకు ఉచితంగా ఇవ్వాలని చెప్పాం. నాణ్యత పెంచాలి, మెరుగైన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. పీపీపీ అంటే అమ్మకం కాదు. మేం ప్రభుత్వ ఆస్తులను అమ్మడం లేదు. కేవలం పెట్టుబడిదారులను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నాం.ఈ విషయంలో వైసీపీకి క్లారిటీ లేదు. పీపీపీలో పనిచేస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవ మంచిదైనపుడు మెడికల్ కాలేజీలు తప్పెలా అవుతాయి. వైసీపీ ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్యానికి హానికరం. ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్రంగా నష్టపోయాం. సానుకూల దృక్పథంతో మేం ముందుకెళుతున్నాం. వైసీపీ నాయకులకు తెలిసిన పరిశ్రమలున్నా ఆహ్వానిస్తాం. మంచి కంపెనీలుంటే రప్పించి.. ఆ క్రెడిట్ మీరే తీసుకోండి. దీనివల్ల ఆంధ్రరాష్ట్రం గెలుస్తుంది. ప్రాంతీయ విద్వేషాలు, కులాల మధ్య చిచ్చుపెడితే మాత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎవరినీ ఉపేక్షించరు" అని మంత్రి లోకేష్ హెచ్చరించారు.

# ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

**వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు - సహచర మంత్రులు, అధికారులకు సూచనలు**



అమరావతి (చైతన్యరథం): ప్రధాని మోదీ కర్నూలు పర్యటన సందర్భంగా జరుగుతున్న "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహచార మంత్రులతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఒకే బృందంలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ నుంచి సభా ప్రాంగణం వరకు అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నా రు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభ దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రజల ముందుంచే వేదిక. ప్రధానమంత్రి ప్రజలతో నేరుగా మమేకమవుతారు. అందువల్ల ఈ సభను చారిత్రాత్మకంగా మార్చా లన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి సభ విజయవంతం కావడంలో పాత్ర వహించాలని మంత్రి సూచించారు.

ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ప్రజల్లో ఉత్సాహం నింపి, ప్రధానమంత్రిని అద్భుత స్వాగతం పలుకుదాం. ఇది ఏపీ అభివృద్ధిపై ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సభగా నిలవాలని తెలిపారు. అనంతరం సభా ప్రాంగణం, వేదిక, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, నీటి సదుపాయం, మీడియా సౌకర్యాలు, వాలంటీర్ వ్యవస్థ వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి మరో కొత్త అవకాశాల ద్వారాలు తెరు స్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక సభ కాదు, ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి యాత్రకు నూతన దిశా నిర్దేశం చేసే ఘట్టం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బాలసరస్వతి మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది

**- సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**



అమరావతి (చైతన్యరథం): ప్రముఖ తెలుగు సినీ గాయకురాలు, నటి రావు బాలసరస్వతిదేవి(97) అకాల మరణం నన్ను తీవ్రంగా కలచివేసిందని హిందూ పురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాల సరస్వతిదేవి చిన్ననాటి నుండే కళారంగంలో ప్రవేశించి 1930 నుంచి 1960 వరకు తెలుగు, తమిళ సినిమాల్లో గాయనిగా నటిగా మంచి పేరు తెచ్చుకున్నారు. తమిళ సినిమాల్లో భక్త కుచేల, బాలయోగి, తుకారాం వంటి చిత్రాల్లో చిన్నప్పుడే నటించారు. తెలుగు సినిమాల్లో మొదటి ప్లేబ్యాక్ సింగర్‌గా భాగ్యలక్ష్మి చిత్రంలో "తిన్నే మీద సిన్నోడ" పాటకు స్వరాలు సమకూర్చి చరిత్ర సృష్టించారు. తెలుగులో షావుకారు, పిచ్చి పుల్లయ్య వంటి ఎన్నో చిత్రాలకు పాటలు పాడి తెలుగు ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఆల్ ఇండియా రేడియోలో మొదటి 'లైట్ మ్యూజిక్' గాయకురాలిగా ఆమె పేరు తెచ్చుకున్నారు. 2 వేలకుపైగా పాటలు పాడి తెలుగు సినీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా బాలసరస్వతీదేవి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వైసీపీ కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చింది

- **కంపెనీలను తీసుకొస్తుంటే ఏడుపులా?**
- **రాష్ట్రం అభివృద్ధి సైకో బ్యాచ్‌కు ఇష్టం లేదు**
- **ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధ్వజం**



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ తన ఐదేళ్ల పాలనలో కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 14 ఏపీ చరిత్రలో చారిత్రాత్మక రోజు. గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ హబ్‌ని విశాఖలో స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. మన రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ.3,22,000 కోట్లు ఉంటే, సగటుగా ప్రతి సంవత్సరం రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని పరిగణలోకి తీస్తే ఐదేళ్లలో ఇది రూ.32,000 కోట్లు లాంటి పెద్ద అంకెలకు అంది స్తుంది. ఇలాంటి పెట్టుబడిని దేశంలో మొట్టమొదటి సారిగా గొప్ప స్థాయిలో ఆకర్షించడం విషయంలో కొందరు విమర్శలు ఎలా చేయగలుగుతున్నారు? అని ప్రశ్నించారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే (జమ్మూ-కశ్మీర్‌తో కలిపి) ఇలాంటి గూగుల్ డేటా హబ్ ఆంధ్రకు వెళ్లిందేంటి అని బాధపడుతున్నారు మిగతా రాష్ట్రం వారు. ఏపీకి గూగుల్ వచ్చిందని మాత్రం వైసీపీ ఏడవటం చాలా బాధకరం. మనకి ఏదైనా తెలియకపోతే గూగుల్ చేస్తాం.. డేటా ఇస్తే తీసుకుంటాం. అటువంటి గూగుల్ మన రాష్ట్రానికి వస్తే ఊరు, పేరు లేని కంపెనీ వచ్చినట్లుగా ఎందుకు మాట్లాడుతు న్నారు. 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి దేశంలో మొట్టమొదటి సారిగా వచ్చింది. మీరు రాష్ట్ర ప్రయోజనాలు ఆకాంక్షిస్తే రాష్ట్ర ప్రజల కోసమే పని చేస్తువుంటే.. మీ కోపం లోకేష్ 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేస్తున్నారు. దాన్ని ఎలా అడ్డుకోవాలనే మీ దుష్ట ప్రయత్నాలే కనిపిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేస్తే మీకు మనుగడ ఉండదనే అనుమానంతో మీరు ఇలా మాట్లాడటం సరికాదని హితవుపలికారు.

***అభివృద్ధి ఇష్టం లేదా?***

ఈ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో 15 మిలియన్ డాలర్లు పెట్టుబడి వచ్చినప్పుడు మీరు అన్నీ మూసుకుని వెల్‌కం అంటూ ఏపీ గూగుల్ అని బోర్డు చూపిస్తే ప్రజలు సంతోషం వ్యక్తం చేసేవారు. దానికి బదులుగా ఈ కాకి గోల చేస్తున్నారు. అభివృద్ధి చెందటం మీకు ఇష్టం లేదా లేక కడప మాజీ ఎంపీ కేసులో గూగుల్ టెక్ అవుట్ ద్వారా సమాచారం సేకరిస్తారనే భయంతో గూగుల్ మీకేమన్నా కోపం ఉందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ రాష్ట్రానికి గూగుల్ సంస్థ వస్తుందంటే గర్వంగా చెప్పుకునే పరిస్థితి. కానీ మీరు చేసే విమర్శలను చూస్తుంటే మీకు టెక్నాలజీ అర్థం కావట్లేదని తెలుస్తుంది. మీకు టెక్నాలజీ తెలిస్తే మంగళవారం గూగుల్ క్లౌడ్‌లో ఏపీ ప్రభుత్వం కొత్త అధ్యాయన్ని ప్రారంభించడం స్వాగతించేవారు. అలాగే డిజిట ల్ ఇన్నోవేషన్, అర్టిఫియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త యుగం నిన్నటి నుంచే ప్రారంభమైంది. ఇది యూఎస్‌కి బయటపెట్టిన పెట్టుబడుల్లో ఇది పెద్దది. గూగుల్ రోజువారి ఆదాయం 1.07 బ్రిలియన్ డాలర్లు. అలాంటి సంస్థ ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తే దేశవ్యాప్తంగా గూగుల్ ఏపీ అనేది ట్రెండింగ్ అయింది. కానీ, వైసీపీ వారికి మాత్రం ఇది అర్థం కావట్లేదు. ఇది ఏదో విండ్ పవర్ ప్రాజెక్టులా అనుకుంటున్నారేమో! ఎక్కడో ల్యాండ్ విలువ తక్కువ ఉన్న దగ్గరకు వెళ్లి విండ్ పవర్ పెట్టినట్లుగా డేటా సెంటర్ పెడుతున్నట్లు వారు భావిస్తున్నారేమో. యంగెస్ట్ రాష్ట్రంగా ఉంది.. అత్యధిక పెట్టుబడులు వచ్చిన రాష్ట్రంగా ఏపీ మారబోతుంది. ఉదాహరణకు అమెరికాలో వాష్టింగన్ డీసీకి కూతవేటు దూరంలో డోలస్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఉండే స్థలంలో లౌడి అని కౌంటీ ఉంటుంది. ఆ కౌంటీ వర్జీని యాలో ప్రపంచానికి డేటా సెంటర్ ఎల్‌ఈగా పేరు తెచ్చు కుంది. అమెరికా రాజధానికి అనుకుని ఉండే డేటా సెంటర్ ఇది. దాని వల్ల యూఎస్ మొత్తం మీద టాప్ - 5 కౌంటీల్లో అత్యధిక పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఉన్న కౌంటీ అది. ఏపీకి వచ్చిన గూగుల్ డేటా సెంటర్ దిగువ స్థాయి స్థలంలో ఏర్పాటు చేసే విండ్ పవర్ ప్రాజెక్టు కాదని తెలియజేసేందుకు మీకు ఈ విషయం చెప్పటం జరిగింది. జాబ్ మల్టీపుల్లర్స్ అనేది టెక్సాస్ ఎంప్లాయ్‌మెంట్ భూమి వస్తే ప్రత్యేక్షంగా కానీ, పరోక్షంగా కానీ 1.5 లక్షల నుంచి 1.9 లక్షల వరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే అవకాశాలు ఉన్నాయి. నిర్మాణ దశలో వేలాది ఇంజినీర్లు, టెక్నీషియన్లు, కాంట్రాక్టర్లు పనిచేసే పరిస్థి తి. ఆపరేషన్ దశలో వందల సంఖ్య శాశ్వత ఉద్యోగాలు వచ్చే పరిస్థితి. దాని చుట్టూ ఉండే హోటల్, రియల్ ఎస్టేట్, ట్రాన్స్ పోర్ట్, ఫుడ్, సప్లై చైన్ రంగంలో వివిధ రకాల లాభాలు పొందు తాయి. ఉదాహరణగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) హైదరాబాద్ లోని డేటా సెంటర్ ఉంది. అక్కడ పెట్టిన పెట్టుబడి కేవలం 4.4 బిలియన్ల మాత్రమే.. అయినా 48,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పరిస్థితి. అలాగే ఏడబ్ల్యూఎస్ మహారాష్ట్రను తీసుకుంటే 8.3 బిలియన్ల పెట్టుబడి పెడితే 81,300 ఉద్యోగాలు వచ్చాయి. అలాంటిది గూగుల్ ప్రాజెక్టుకు 15బిలియన్ డాలర్లు గూగుల్ కంపెనీ పెడుతుం దంటే 1.5 నుంచి 1.9 ఉద్యోగాలు వస్తాయనేది మీరు అర్థం చేసుకోవా ల్సిన నిజం. ఒక డేటా సెంటర్ వల్ల 3 నుంచి 6 రేట్లు పరోక్షంగా ఉద్యోగాలు కల్పించే పరిస్థితి ఐటీలో పని చేసే ఎవరికైనా తెలిసేదే. గూగుల్ లాంటి కంపెనీల వల్ల ఇంజినీరింగ్ కాలేజీల కొలాబరేషన్, ఇంటర్న్‌షిప్, హై స్కిల్స్ ట్రైనింగ్ ఆపర్చునిటీస్ గానీ వస్తాయనేది ఐటీ కంపెనీల్లో పనిచేసే ఏ వ్యక్తి అయిన అర్థమయ్యే నిజం. అదేవిధంగా విశాఖలో గూగుల్ హబ్ రావటం వల్ల సమతూల్యం అయిన అభివృద్ధి జరుగు తుంది. నేను నా అనుభవంతో చెబుతున్నా.. ఏపీలో గూగుల్ గేమ్ ఛేంజర్‌గా మారబోతుంది. 1998లో సీఎం చంద్రబాబు మైక్రోసాఫ్ట్ కంపెనీని తెచ్చినప్పుడు ఎంతమంది ఉద్యోగులు ఈ వైసీపీ నాయకులు, మాజీ మంత్రులు సమాధా నం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ రోజు మైక్రోసాఫ్ట్ ఇచ్చిన ఉద్యోగాలు 20 నుంచి 25 మాత్రమే. కానీ, ఈ రోజు దేశంలో 25 వేల ఉద్యోగాలు ఇస్తుంటే... 10వేల ఉద్యోగాలు హైదరాబాద్ మైక్రోస్టాఫ్ కంపెనీలో ఉద్యోగులు నేరుగా పని చేస్తున్నారు. హైదరాబాద్ మైక్రోస్టాఫ్ కంపెనీ వచ్చిన తరువాత అన్ని కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పుడు దాదాపు 1500 కంపెనీలు పెద్ద పెద్ద కంపెనీలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో ఈ రోజు రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణ ముందుకు సాగుతుందంటే అది హైదరాబాద్ నగరం ద్వారానే. దానికి మన సీఎం చంద్రబాబు మొక్క నాటితే.. నేడు మహావృక్షమై తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుంది. దీనిని ప్రతి రాజకీయ నాయకుడు ఒప్పుకుని తీరాల్సిందే. అదేవిధంగా నేడు మన రాష్ట్రంలో గూగుల్ వచ్చిన తరువాత ఏఐ హబ్ కూడా వచ్చే పరిస్థితి. మాజీ ఐటీ శాఖ మంత్రి కోడిగుడ్డు గురించి చెప్పే పరిస్థితిలో ఉన్నారంటే గత ఐదేళ్ల కాలంలో వైసీపీ రాష్ట్రంలో చేసిందేంటో అర్థం అవుతుంది. వైసీపీ నాయకుల్లో ఎవరో ఒకరో మాఫియా, రేషన్ బియ్యం, గంట-అరగంట గురించి మాట్లాడటమే తప్ప.. రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుందనే విషయాన్ని విస్మరించి గూగుల్ కంపెనీ రాకను వ్యతిరేకిస్తున్నా రా.. స్వాగతిస్తున్నారా...? ఒక్క ముక్కలో చెప్పాలి. గత ప్రభుత్వ పాలనలో చాలా మందికి మంత్రి పదవులు కేటాయించి చాలా నష్టపోయారు. మీరు ఇంకా తెలుసుకోకపోతే వైసీపీ కనుమరు గు అవటం ఖాయం. మళ్లీ వాళ్లతోనే గూగుల్ కంపెనీ రాకను అవమానిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని యువగళం పాదయాత్రలో చెప్పారు. అధికారంలోకి వచ్చిన అదే లక్ష్యంగా పని చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ కృషితోనే రాష్ట్రంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ఆకర్షిస్తున్నారంటే అది విజ్ఞాతకే వదిలేస్తున్న. ఎన్డీఏ మీద నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో, లోకేష్ కృషితో రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలు రానున్నాయి. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తు న్నాయి.. భారతదేశం రాష్ట్రం వైపు చూసే పరిస్థితికి వచ్చింది. గతంలో బొబ్బట్లు, పచ్చళ్లు, అప్పడాలు పరిశ్రమలు తీసుకు వచ్చిన వారికి ఐటీ కంపెనీల విలువ ఎలా తెలుస్తోంది. జగన్‌రెడ్డి అసెంబ్లీకి రాని పరిస్థితి కాబట్టి.. ప్రెస్‌మీట్ పెట్టి అయిన గూగుల్ రాకను స్వాగతించా లి. అలాగే ఏఐ హబ్ వైజాగ్‌లో స్వాగతిస్తున్నారో లేదో చెప్పాలి. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ కానీ, నెల్లూరులో బీపీసీ ఎల్ కానీ పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ బాగోలేని పరిస్థి తుల్లో మన రాష్ట్రానికి ఇన్ని కంపెనీలు తీసుకు వచ్చి నందుకు లోకేష్ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వైసీపీకి ఐటీ వింగ్ ఉంది.. దాంట్లో ఎవరైనా ఈ రాష్ట్రం కోసం..ఈ రాష్ట్రం హితం కోసం.. చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా? అని ప్రశ్నించారు.

చైతన్యరథం

# అప్పుడు మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు గూగుల్

- గ్లోబల్ ఏఐ కేంద్రంగా విశాఖను తీర్చేలా అడుగులు
- దేశానికే రోల్ మోడల్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం
- తప్పు చేసిన జోగి కులం కార్డుతో రాజకీయం సిగ్గుచేటు
- కల్తీ మద్యం కేసులో నిజానిజాలన్నీ బయటకు లాగుతాం
- ప్రజల జీవితాలతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదు
- గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ (చైతన్యరథం): దేశానికి రోల్ మోడల్‌గా ఏపీని తీర్చిదిద్దుతుంటే.. జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రతిష్ట మసకబార్చేందుకు కుట్రలు చేయడం సిగ్గుచేటని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. గత కొద్దిరోజులుగా జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, జిల్లా అభివృద్ధిపై చర్చించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అభివృద్ధి పనుల స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కృష్ణా జిల్లా అంటే రాజకీయాలకు, సంస్కృతికి పెట్టింది పేరు. అభివృద్ధికి ఆలంబన. అలాంటి జిల్లాపై వైసీపీ నాయకుల కుట్రలు చేయడాన్ని ఖండించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ పాత్ర సువర్ణాక్షరాలతో లిఖించదగినది అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా జిల్లాను సస్యశ్యామలం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ.. చంద్రబాబుదే. అలాంటి జిల్లాలో కల్తీ మద్యం తయారీతో జిల్లా చరిత్రను మసకబారేలా చేయాలనుకున్న వారిని వదిలిపెట్టేదే లేదని హెచ్చరించారు.

### గూగుల్‌తో ఏపీ దశ మారబోతోంది

ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ కంపెనీని ఏపీలో ఏర్పాటు చేసేందుకు అలుపెరుగక శ్రమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు రాష్ట్ర ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. అప్పుడు ప్రతిష్టాత్మకంగా మైక్రోసాఫ్ట్ కంపెనీని ఏపీకి తీసుకొచ్చారు.. ఇప్పుడు గూగుల్ తీసుకొచ్చారు. అప్పుడు ఐటీ విప్లవంతో హైదరాబాద్ నగరాన్ని ఐటీ క్యాపిటల్‌గా మార్చారు. ఇప్పుడు గూగుల్ రాకతో విశాఖను గ్లోబల్ సిటీగా మార్చబోతున్నారు. అప్పుడు ఐటీ గురించి, చంద్రబాబు విజన్ గురించి ప్రపంచానికి తెలియడానికి దాదాపు 20 సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు తీసుకొచ్చిన ఏఐ ద్వారా పదేళ్లలోనే రాష్ట్రం రూపురేఖలు మారబోతున్నాయన్నారు. కియా పరిశ్రమతో అనంతపురం, సోలార్, సీడ్ పార్కులతో కర్నూలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, శ్రీ సిటీతో చిత్తూరు జిల్లాలు, మెడ్‌టెక్ జోన్‌తో ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధికి చంద్రబాబే పునాదులు వేశారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు తపిస్తున్న తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు.

### అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి నచ్చక వైసీపీ నేతలు కుట్రలు, కుతంత్రాలకు తెరలేపుతున్నారు. కోడి, గుడ్డు అంటూ మాట్లాడినోళ్లు ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి గురించి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. త్వరలోనే విశాఖలో పారిశ్రామిక వేత్తల సదస్సు నిర్వహించబోతున్నాం. పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటుగా, 20 లక్షల ఉద్యోగాల హామీని సాకారం చేసి చూపిస్తాం. ఒక వైపు అభివృద్ధితో పాటు.. సూపర్‌సిక్స్ హామీలన్నీ ఇప్పటికే అమలు చేశాం. పెన్షన్లు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయంతో పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం. గత ఐదేళ్లు అభివృద్ధిని పూర్తిగా పడకేయించారు. రోడ్లపై గుంతలు కూడా పూడ్చకుండా అవస్థలు పెట్టారు. ఇక సంక్షేమం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని ఎద్దేవా చేశారు. మొన్నటికి మొన్న పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని రాజకీయం చేయాలని చూశారు. కియా పరిశ్రమను బెదిరించిన గోరంట్ల మాధవ్‌కు అభివృద్ధి గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేదు. సహజ మరణాలను కూడా కల్తీ మద్యానికి లింక్ చేయాలనుకుని వైసీపీ నేతలు బొక్కబోర్లా పడ్డారు. ఎన్ని రకాలుగా కుట్రలు చేసినా వైసీపీని ప్రజలు ఆదరించే పరిస్థితి రాష్ట్రంలో లేదని హెచ్చరించారు.

### కల్తీ మద్యం వెనుక జోగి పాత్ర స్పష్టం

కల్తీ మద్యం వెనకున్నది వైసీపీ నేత జోగి రమేష్ అని ఈ కేసు లో ఏ1 జనార్ధనరావు స్టేట్‌మెంట్‌తో స్పష్టంగా తేలింది. ఈ కేసులో ఎంతమంది దొంగలున్నా అందరినీ అరెస్టు చేస్తాం. తప్పు చేస్తే ఎవరైనా మాకు ఒకటే. తప్పు చేసిన వారు కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయం చేయడం మానుకోవాలని హితవుపలికారు. మంచి చేసి కులానికో, మతానికో, ప్రాంతానికో ముడిపెట్టాలి తప్ప.. తప్పుడు పనులు చేసి కులం కార్డు వాడుకుంటామంటే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రాష్ట్రాన్ని, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చూపి స్తామని స్పష్టం చేశారు.

### వైసీపీ కుట్రలు సిగ్గుచేటు

కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుస్తుంటే వైసీపీ నేతలు కుట్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు. దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం చేసిన జగన్‌రెడ్డి ఆ బురదను కూటమికి అంటించాలనుకుంటున్నారు. జోగి రమేష్ అక్రమాలు, ఆఫ్రికాలో కల్తీ మద్యం వ్యాపారాలు అన్నీ బయటకొస్తున్నాయి. మద్యం కల్తీ కేసులో జనార్దన్ క్లారిటీ ఇవ్వడంతో జోగి రమేష్ వణికిపోతున్నాడు. మంచి చేసి కులం పేరు వాడుకోవాల్సింది పోయి పనికిమాలిన పనులు చేసి కులం కార్డు వాడుకోవడం సిగ్గుచేటు. అరెస్టు భయంతో పిచ్చి పిచ్చి కూతలు కూసినా, గౌడ సామాజికవర్గాన్ని నీ కక్కుర్తి పనిలోకి లాగినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్‌రావు, బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖకు గూగుల్ దేశానికే తలమానికం



- చంద్రబాబు, లోకేష్ శ్రమ అనిర్వచనీయం
- 16 నెలల కాలంలోనే నగరానికి
- రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్యరథం): కూటమి పాలనలో భారీ పెట్టుబడులు, దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖ నగరానికి క్యూ కడుతున్నాయని విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి బుధవారం ఒక ప్రకటనలో ప్రశంసించారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ దేశానికే తలమానికం. ఈ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో విద్య, వైద్యం వ్యవసాయం సహా అనేక రంగాల్లో కీలక మార్పులు వస్తాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి, శ్రమతో విశాఖ నగరం డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోంది. 16 నెలల్లోనే విశాఖకు రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఒప్పందాలు, భూ కేటాయింపులు పూర్తయిన సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయి. రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ, క్యాప్టివ్ పోర్టులను అభివృద్ధి చేయనుంది. ఎన్టీపీసీ రూ.1.80 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేయనుంది. రాంబిల్లిలో న్యూక్లియర్ సబ్ మెరైన్ బేస్, భోగాపురం విమానాశ్రయం, మూలపేట పోర్టు, జీఎంఆర్ యూనివర్సిటీ, ఫార్మా పార్కు, స్టార్ హోటల్స్, మాస్టర్స్ రోడ్లు, ఫ్లైఓవర్లు, కోస్టల్ కారిడార్, రైల్వే జోన్, మెట్రో.. ఇలా వైవిధ్యమైన ప్రాజెక్టులతో విశాఖ ప్రగతి బహుముఖాలుగా విస్తరిస్తోంది. వైసీపీ హయాంలో ఐటీ కంపెనీలకు ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు ఎగ్గొట్టారు. ఐబీఎం, హెచ్‌ఎస్‌బీసీ ఉంటే పెద్ద కంపెనీలను విశాఖ నుంచి జగన్ తరిమేశారు. ఐదేళ్లలో విశాఖ కేంద్రంగా యువతకు భారీగా ఐటి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ శ్రమిస్తున్నారని తెలిపారు.

# భూమి కబ్జాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

## అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారు - తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబాటు - న్యాయం చేయాలని బాధితుల గోడు

మంగళగిరి(చైతన్యరథం): తిరుపతి జిల్లా బాలాయిపల్లె మండలం వాక్యం గ్రామానికి చెందిన విజయమ్మ టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో తన సమస్యపై అర్జీ ఇచ్చింది. గ్రామంలోని సర్వే నెం.111-1,2,3,4,5లో ఉన్న తమ భూమిని కొమ్మి గరటయ్య ఆక్రమించాడు. తహసీల్దార్‌కు లంచం ఇచ్చి తమ భూమిని ఆక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఏపీ ట్రైలర్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఆకాసపు స్వామి అర్జీలు స్వీకరించారు.

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం పెద్దపరిమి గ్రామానికి చెందిన వెంకటరావమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో కట్టమనేని విజయ, వారి కోడలు త్రివేణి తమ ఇంట్లోకి చొరబడి తాళాలు పగులగొట్టి ధ్వంసం చేశారు. చంపేస్తామని బెదిరిస్తున్నారు. దీనిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామానికి చెందిన బేతం మరియమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం. 238/2పి3రులో య.1.75 సెంట్లు అసైన్ మెంట్ భూమి ఉంది. భూమిలో ఉన్న రాళ్లు, చెట్లు శుభ్రం చేసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాను. ఆ భూమికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు.

కాకినాడ జిల్లా రౌతులపూడికి చెందిన దేవుడమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.494, 495లో 0.02 సెంట్ల స్థలం ఉంది. తహసీల్దార్ పట్టా ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. తమకు పట్టా ఇప్పించాల్సిందిగా కోరారు.



# కుట్రలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి

మంగళగిరి (చైతన్యరథం): ఏపీలో చట్టవ్యతిరేక కార్యకలాపాల న్నీ జగన్‌కు తెలిసే జరుగుతున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్ర ఆరోపణ చేశారు. ఒకపక్క రూ. 3,500 కోట్ల భారీ మద్యం స్కాం కేసులో 25 నుంచి 30 మంది ముద్దాయిలు రిమాండ్‌లో జ్యుడీషియల్ కస్టడీలో ఉంటే, ఇప్పుడు కల్తీ మద్యం కేసు తెరపైకి వచ్చిందని పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి చట్టబద్ధంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వా న్ని అస్థిరపరచడానికి కల్తీ మద్యం ప్రవేశపెట్టడం కుట్రలో భాగమే నని అన్నారు. ఈ కేసులో జోగి రమేష్ కీలక పాత్ర పోషించారని ఆయన జగన్‌కు అత్యంత సన్నిహితుడని తెలిపారు. నేను ప్రమా ణం చేస్తా.. నాకు తెలియదు అంటూ జోగి రమేష్ చేస్తున్న ప్రకట నలను ఖండించారు. ఆరోపణలు వస్తే నిర్దోషిత్వాన్ని నిరూపించు కోవాలి.. ప్రమాణాలు చేయడం బుద్ధి తక్కువ పని అన్నారు. జోగి రమేష్ నిజంగా నిర్దోషి అయితే వెంటనే 'నార్కో ఎనాలిసిస్' టెస్ట్‌కు సిద్ధపడి సిట్‌కు లేఖ రాయాలని సవాల్ విసిరారు. జోగి రమేష్ స్నేహితుడు జనార్దన్‌ను దక్షిణాఫ్రికాకు ఎవరు పంపించారు? ఈ కల్తీ మద్యం వ్యవహారంలో సురేష్, జనార్ధన్, జయచంద్రారెడ్డి మధ్య ఉన్న సంబంధాలు సిట్ దర్యాప్తులో బయటపడతాయని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డిది మొదటి నుంచీ నేరపూరిత చరిత్ర అని



- **ఆయన కనుసన్నల్లోనే చట్టవ్యతిరేక కార్యకలాపాలు**
- **కల్తీ మద్యం వ్యవహారం ఆ కుట్రలో భాగమే**
- **జోగి నిర్దోషి అయితే సిట్‌కు లేఖ రాయాలి**
- **టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

విమర్శించారు. ఎంపీ టికెట్ కోసం సొంత బాబాయ్ (వివేకానంద రెడ్డి) చెంప చెల్లుమనిపించింది జగనేనని అన్నారు. తండ్రి మరణించినప్పుడు ఆయన శవం ఇంటికి రాకముందే ముఖ్యమం త్రి పదవి కోసం ఎమ్మెల్యేల సంతకాలు సేకరించిన విద్దూరమైన మనస్తత్వం ఆయనదని గుర్తు చేశారు. తన తండ్రి ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి అక్రమంగా లక్షల కోట్లు సంపా దించారని, అందుకే సీబీఐ దర్యాప్తులో అరెస్టు అయి దాదాపు 16 నెలలు చంచల్‌గూడ జైలులో ఉన్నారు. రాజకీయ లబ్ధి కోసం, ప్రజల సానుభూతి కోసం అనేక డ్రామాలు ఆడారు. వివేకా హత్య ను 'గుండెపోటు'గా సాక్షి పత్రికలో తప్పుడు ప్రచారం చేయించి ఆ తర్వాత 'నారాసుర రక్త చరిత్ర' అని విషరాతలు రాయించిన విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు.

జగన్ ఐదేళ్ల అరాచక పాలనను గుర్తుంచుకోవాలి ముఖ్యమంత్రి కావాలనే మోజుతో కోడికత్తితో భుజంపై పొడి పించుకునే కట్టుకథతో ప్రజలను నమ్మించి ముఖ్యమంత్రి అయ్యా రు. ఈ కారణంతో ఒక దళితుడి ఐదేళ్లు జైల్లో ఉంచారు. మళ్లీ ముఖ్యమంత్రి కావాలని గులకరాయితో హత్యాయత్నం డ్రామా మొదలుపెట్టారని, అయితే ప్రజలు ఈ నేర ప్రవృత్తిని గమనించి పక్కన కూర్చోబెట్టారని తెలిపారు. తన రాజకీయ కక్షలతోనే అంబే ద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టించారనే తప్పుడు ప్రచారం చేశారని, రాజధానిలో చెరుకుతోటలు తగలబెట్టించింది కూడా జగనేనని పేర్కొన్నారు. రూ.3,500 కోట్ల మద్యం స్కాంపై సిట్ దర్యాప్తు వేగంగా జరుగుతోందని సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. నిన్న తిరుపతిలో సిట్ దర్యాప్తులో ఎంపీ మిథున్‌రెడ్డి తల్లి స్వర్ణలత ఎండీ గా ఉన్న డీకార్డు లాజిస్టిక్స్ కంపెనీ (మద్యం ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ) నుంచి వచ్చిన రూ.5 కోట్లు మిథున్‌రెడ్డి కంపెనీ అయిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌కు తరలించినట్లు అధికారులు కనుగొన్నారని వెల్లడించా రు. ఇంత పెద్ద స్కాం ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డి నీతి, నిజాయితీ గురించి మాట్లాడటానికి ఐక్యరాజ్య సమితికి వెళ్లడం హాస్యాస్పదమ ని మండిపడ్డారు. గతంలో జగన్ ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి 30 వేల మందికి పైగా హతులయ్యారని, జంగారెడ్డిగూడెంలో 27 మంది చనిపోయినా ఒక్క రూపాయి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వలే దని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి చేస్తున్న ఈ కుట్రలను వెలికి తీయా ల్సిన బాధ్యత సిట్‌పై ఉందని తెలిపారు. కల్తీ మద్యం కేసులో ఐజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో జరుగుతున్న సిట్ దర్యాప్తును త్వరిత గతిన పూర్తి చేసి జోగి రమేష్‌తో సహా ఎంత పెద్దవారైన సరే అస లు నేరస్తులను చట్టానికి పట్టించాలని డిమాండ్ చేశారు. రూ. 3,500 కోట్ల మద్యం స్కాంపై విజయవాడ పోలీసు కమిషనర్ నేతృత్వంలో జరుగుతున్న సిట్ దర్యాప్తును వేగవంతం చేసి అసలు నేరస్తులను అరెస్ట్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రజలంతా క్రిమినల్ మనస్తత్వం ఉన్న వ్యక్తికి రాజ్యాధికారం ఇవ్వవద్దని, జగన్ ఐదేళ్ల అరాచక పాలనను గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### చంద్రబాబు దూరదృష్టితో..

# స్వర్ణయుగం దిశగా ఉత్తరాంధ్ర

నవయుగ సారథి... సైబరాబాద్ సృష్టికర్త... ఇప్పుడు ఉత్తరాంధ్ర రూపురేఖలను సరికొత్త దిశలో మలుస్తున్న దార్శని కుడు చంద్రబాబు నాయుడు. అభివృద్ధి ఆయనకు అలవాటు.. మార్పు ఆయన మంత్రం. ఒకప్పుడు హైదరాబాద్‌కు రూపం ఇచ్చిన నేత, ఇప్పుడు ఉత్తరాంధ్రకు నూతన జీవం పోస్తున్నారు. ఎక్కడ చూసినా నిర్మాణం, అభివృద్ధి, ఆశల కొత్త వెలుగు– ఇవన్నీ ఆయన ఆలోచనలకు ప్రతిబింబాలు. ఇది ఉత్తరాంధ్ర పునరుజ్జీవా నికి సరికొత్త ఆరంభం. "విజయవాడ నుంచి విశాఖ" వరకు అభివృద్ధి ఒక శబ్దం కాదు, అది ఒక దిశగా మారింది. "సాంకేతికతతో అభివృద్ధి – పారదర్శకతతో పరిపాలన" అన్న నినాదం ఆయన ప్రతి నిర్ణయంలో ప్రతిధ్వనిస్తోంది.

**ఉత్తరాంధ్రకు సరి కొత్త ఆరంభం**

ఉత్తరాంధ్ర ప్రజలకు నమ్మకం కలిగించడమే ఆయన మొదటి లక్ష్యం. దశాబ్దాలుగా అభివృద్ధి దరిచేరని ఈ ప్రాంతానికి పారిశ్రా మిక విప్లవం తేవాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం బలంగా ముందుకు సాగుతోంది. పోర్టులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఎలక్ట్రానిక్ పార్కులు, ఐటీ టవర్లు– ఇవన్నీ ఇక కలలు కావు, వాస్తవాలు అవుతున్నాయి. "ఉత్తరాంధ్రను ఉపాధి కేంద్రంగా మార్చడం మా లక్ష్యం" అని చెప్పిన చంద్రబాబు మాటలు ఇప్పుడు ఆచరణగా మారుతున్నాయి. ఉత్తరాంధ్ర వాసుల కలలను సాకారం చేస్తున్నాయి.

ఉత్తరాంధ్ర జిల్లాలు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి ఒకప్పుడు అభివృద్ధి అనే పదానికి దూరంగా, అవినీతి, నిర్లక్ష్యంతో మునిగిపోయిన ప్రాంతాలుగా మారిపోయాయి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. కేవలం 15నెలలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, అచంచలమైన కృషి, సాంకేతికతపై ఉన్న అంకితభావంతో ఈ నేల కొత్త ఊపును అందుకుంది. ఉత్తరాంధ్ర ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి రథానికి రథ సారథిగా నిలుస్తూ దేశం మొత్తం దృష్టిని ఆకర్షిస్తోంది.

చంద్రబాబు ఉత్తరాంధ్రను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే దీర్ఘకాలిక దృష్టితో ముందుకు సాగుతున్నారు. ఆయన నాయకత్వంలో విశాఖపట్నంలోని రుషికొండ ఐటీ సెజ్ పునరుద్ధరించబడింది. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్‌సీఎల్, టీసీఎస్ వంటి టెక్ దిగ్గజాలు తిరిగి విశాఖ వైపు మొగ్గు చూపాయి. టీసీఎస్ ఒక్కటే రూ.1,370 కోట్ల పెట్టుబడితో 12,000 మందికి పైగా యువతకు ఉద్యోగాలు కల్పిస్తోంది. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ సంస్థ రూ.1,35,964 కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమ, క్యాప్టివ్ పోర్ట్ నిర్మిస్తోంది. అంతేకాదు, ఎన్టీపీసీ రూ.2లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేస్తోంది. ఈ 15 నెలల్లోనే విశాఖలో రూ.6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం అభివృద్ధి విప్లవానికి నిదర్శనం.

**విశాఖ ఆర్థిక కేంద్రంగా రూపాంతరం**

విశాఖకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన గూగుల్, అమెజాన్ వంటి సంస్థల పెట్టుబడులు కేవలం ఆర్థిక లాభాలు కాదు..అది ఆంధ్ర ప్రగతికి సంకేతం. చంద్రబాబు విశాఖను "భవిష్యత్ ఫైనాన్షియల్ క్యాపిటల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. ఇది ఉత్తరాంధ్ర యువతకు బంగారు అవకాశాల వేదికగా నిలుస్తోంది. ఇది మాత్రమే కాదు. ప్రపంచ దిగ్గజ సంస్థ గూగుల్ ఆంధ్రప్రదేశ్‌లో..అది కూడా విశాఖలో రూ.87,500 కోట్లతో దక్షిణాసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మిస్తోంది. ఇది విశాఖను "సిటీ ఆఫ్ డెస్టినీ" నుంచి "ఏఐ అండ్ డిజిటల్ సిటీ"గా మార్చబోతోంది. చంద్రబాబు దార్శనికత, లోకేష్ పారద ర్శక ఐటీ విధానాలు, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థ పెట్టుబ డిదారుల నమ్మకాన్ని తిరిగి తీసుకువచ్చాయి. సింగపూర్, అమెరికా వంటి దేశాల పెట్టుబడిదారులు ఇప్పుడు విశాఖను కొత్త సాంకేతిక కేంద్రంగా చూస్తున్నారు.

చంద్రబాబు 2015లోనే విశాఖలో భారతదేశంలోనే మొదటి వైద్య పరికరాల పార్క్‌గా మెడ్‌టెక్ జోన్‌ను ఏర్పాటు చేశారు. ఆయన కాలంలో ప్రారంభమైన ఆ దార్శనిక ప్రాజెక్ట్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా మెడికల్ ఎక్విప్‌మెంట్ హబ్‌గా మారింది. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వేగవంతమవుతోంది. 2200 ఎకరాల ప్రాజెక్ట్‌లో ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి అయ్యాయి. విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం, శ్రీకాకుళంలో ఐఐటి, భావనపాడు ఓడరేవు, డయాలసిస్ కేంద్రాలు, కిడ్నీ ఆస్పత్రులు, వంశధార–బాహుదా అనుసంధానం వంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్ర సామాజిక మౌలిక వసతులను పూర్తిగా మార్చేస్తున్నాయి. సాగు నీటి, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి రూ.980 కోట్లు, పెద్దేరు రిజర్వాయర్‌కు రూ.84 కోట్లు కేటాయించడం జరిగింది.

విశాఖ రైల్వే జోన్ కోసం ప్రభుత్వం 52 ఎకరాల భూమిని కేటాయించి ప్రధాని నరేంద్ర మోదీ చేత శంకుస్థాపన చేయించడం రాష్ట్ర స్థాయిలో మైలురాయిగా నిలిచింది. అరకు కాఫీ సాగును ఒక లక్ష ఎకరాల నుంచి రెండు లక్షల ఎకరాలకు విస్తరించి, రూ.526 కోట్లు ఖర్చు చేశారు. తోటపల్లి రిజర్వాయర్ ద్వారా నాలుగు వేల చెరువులను నింపే విధంగా ప్రత్యేక జీవో జారీ చేశారు. సంతబొమ్మాళి నుంచి భీమిలి వరకు 200 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ కోస్టల్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు కేంద్ర ఆమోదం లభించడం ఉత్తరాంధ్రలో రవాణా, పర్యాటక రంగాలను పునరు జ్జీవింపజేస్తోంది.

**వైసీపీలో ఎదుర్కొన్న నష్టాలు**

అయితే ఈ విజయాల వెనుక గత వైసీపీ పాలనలో ఉత్తరాం ధ్ర ఎదుర్కొన్న నష్టాలను మరచిపోలేం. ఐదేళ్ల వైసీపీ హయాంలో ఈ ప్రాంతం అవినీతి, నిర్లక్ష్యం దెబ్బతిన్న ముద్రలతో కుప్పకూలి పోయింది. "మూడు రాజధానులు" అనే మోసపూరిత నినాదంతో ప్రజలను మభ్యపెట్టి విశాఖ అభివృద్ధిని స్తంభింపజేశారు. రుషి కొండను రూ.500 కోట్లతో వ్యక్తిగత భోగవిలాస ప్రాజెక్టుగా మార్చి, ప్రజల ఆస్తిని దుర్వినియోగం చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ విస్తీర్ణాన్ని 500 ఎకరాలు తగ్గించి ఆ భూముల్లో వైసీపీ నేతలు రియల్ ఎస్టేట్ దందాలు నడిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ భూముల ను కొల్లగొట్టేందుకు చీకటి ఒప్పందాలు చేశారు. ఈ కాలంలో ఒక్క ఐటీ కంపెనీ కూడా రాష్ట్రంలో స్థిరపడలేదు..ఉన్న సంస్థలు కూడా పారిపోయాయి.

**దార్శనికతకు దిశ చూపే నాయకత్వం**

వైసీపీ పాలనలో పతనం చెందిన విశాఖ ఇప్పుడు తిరిగి లేస్తోంది. నిలిచిపోయిన ప్రాజెక్టులు మళ్లీ మొదలై పెట్టుబడులు తిరిగి వస్తూ ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించబడుతోంది. ఇవన్నీ చంద్రబాబు దార్శనిక నాయకత్వానికి నిదర్శనం. "నాయకుడు దిశ చూపుతాడు, ప్రజలే మార్పు తెస్తారు" అనే నినాదాన్ని ఆయన ఆచరణలో చూపిస్తున్నారు. చంద్రబాబు దూరదృష్టి హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా మార్చినట్లే, ఇప్పుడు విశాఖను సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దుతోంది. గూగుల్ డేటా సెంటర్ దక్షిణాసియాలోనే అతిపెద్దదిగా ఉండనుంది. ఈ ప్రాజెక్ట్ వల్ల ఏఐ స్టార్టప్‌లు, స్థానిక వ్యాపారాలు, విద్యుత్, రవాణా రంగాలు ఊపందుకుని, వేలాది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

లోకేష్ ఐటీ పాలసీ, వేగవంతమైన అనుమతుల విధానం, పారదర్శక పాలన ఇవన్నీ ప్రపంచ దిగ్గజ సంస్థలను విశాఖ వైపు ఆకర్షిస్తున్నాయి. రాష్ట్ర మానవ వనరుల సామర్థ్యం, విద్యా వనరులు, స్థిరమైన పాలనతో ఆంధ్రప్రదేశ్ టెక్ రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. చంద్రబాబు దిశానిర్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా కేంద్ర ప్రాజెక్టుల ప్రారం భానికి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు రూ.11,440 కోట్ల సహాయం సాధించిం ది. ఫార్మా, ఐటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, టెక్స్‌టైల్ రంగాల్లో రూ.40 వేల కోట్ల పెట్టుబడులు సమకూర్చింది. జిల్లాల వారీగా నిధులు కేటాయించి ఉపాధి, పరిశ్రమలు, మౌలిక వసతులు, విద్య రంగాల్లో సమగ్ర దృష్టి పెట్టింది. ఇప్పుడు ఉత్తరాంధ్ర నిజంగా స్వర్ణయుగం వైపు అడుగులు వేస్తోంది.

గూగుల్ డేటా సెంటర్ రాకతో ప్రారంభమైన ఈ టెక్ విప్లవం, స్థానిక యువతకు గ్లోబల్ అవకాశాలను అందిస్తూనే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేస్తోంది. చంద్రబాబు దూరదృష్టి, లోకేష్ ఆధునికత, కేంద్రం సహకారంతో ఉత్తరాంధ్ర భవిష్యత్తు అద్భుతంగా మారనుంది. "దూరదృష్టి ఉన్న నాయకుడు భవిష్యత్తును మారుస్తాడు" అనే మాటను చంద్రబాబు నిజం చేస్తూ ఉత్తరాంధ్రలో స్వర్ణయుగం ఆరంభించారు.

**- టి.నిర్మలాజ్యోతి, అనలిస్ట్**

చైతన్యరథం

# రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

- నేడు రూ.13 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు
- త్వరలో రాజధానిలో ఒకేసారి 12 బ్యాంకులకు శ్రీకారం
- గూగుల్ డేటా సెంటర్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఏపీ
- ఉద్యోగ, ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పీఎం మోదీ, సీఎం చంద్రబాబులతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- వికేంద్రీకరణ విధానంలో అభివృద్ధికి ఏపీ ఓ నిర్వచనం
- డబులింజన్ సర్కార్ ప్రయోజనాలు తెలుసుకుంటున్నారు
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం): డబులింజన్ సర్కారు కృషి ఫలితంగా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సమష్టి కృషి వల్లే రాష్ట్రంలో పెద్ద పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలో అతి పెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి గూగుల్ సంస్థ ముందుకొచ్చి రాష్ట్ర ప్రభు త్వంతో ఒప్పందం చేసుకోవడం హర్షణీయమన్నారు. దీనివల్ల విశాఖపట్నం రూపురేఖలు మారిపోవడమే కాకుండా, ప్రపంచ దేశాల దృష్టిని ఆంధ్రప్రదేశ్ ఆకర్షించగలిగిందన్నారు. విశాఖలో కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)కు సంబంధించి అనేక పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. గూగుల్ సంస్థ విశాఖలో భారీ పెట్టుబడులు పెట్టడం వెనుక ప్రధానిమోదీ, సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ల అలుపెరుగని కృషి దాగి ఉందన్నారు. డబులింజన్ సర్కారు కృషితో విశాఖపట్నాన్ని ఫార్మా రాజధానిగా మార్చేలా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాని మోదీ గురువారం కర్నూలు పర్యటన సందర్భంగా రూ. 13వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయను న్నారని తెలిపారు. సీఆర్‌డీఏ పరిధిలో 12 వివిధ బ్యాంకుల కార్యాలయాల నిర్మాణానికి సంబందించిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

**వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాల అభివృద్ధి**

ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కేంద్రం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతం కూడా అభివృద్ధిలో వెనుకడుగు వేయకుండా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నదే కూటమి ప్రభుత్వ నినాదమన్నారు. ఇందులో భాగంగానే ప్రతి జిల్లాలోనూ పరిశ్రమలు ఏర్పాటయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అనంతపురం, కర్నూలు జిల్లాలో సిమెంటు ఫ్యాక్టరీలు, పంప్డ్ స్టోరేజీ పరిశ్రమలు వస్తున్నా యన్నారు. చిత్తూరు, కడప జిల్లాలను ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్ లుగా అభివృద్ధి చేస్తున్నామని, ఈ రంగానికి సంబంధించిన పరిశ్ర మల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని ఆ జిల్లాల్లో కల్పిస్తున్నా మన్నారు. నెల్లూరు, తిరుపతి జిల్లాలోని శ్రీసిటీ గ్రేటర్ ఎకోసిస్టమ్ లో అనేక పెట్టుబడులు కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్నదని చెప్పా రు. అమరావతి రాజధాని క్వాంటం టెక్నాలజీలో దేశంలోనే ప్రత్యే క గుర్తింపును పొందిందని పేర్కొన్నారు. ఇలా అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం ద్వారా అభివృద్ధి వికేంద్రీకరణకు నిర్వచనం అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తోందని తెలిపారు.

**పెట్టుబడుల సదస్సుకు రావాలని మోదీని ఆహ్వానించాం**

దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఏపీలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తం గా ఉన్న పెద్ద సంస్థలకు ఇక్కడి వాతావరణం గురించి తెలియజేసి, పెట్టుబడులు పెద్ద ఎత్తున ఆకర్షించేలా నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో భారీ ఎత్తున పెట్టుబడుల సదస్సు నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి మోదీని ప్రభుత్వం తరఫున ఆహ్వా నించారని తెలిపారు. ఈ సదస్సు ద్వారా రికార్డు స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులు రానున్నాయన్నారు.

# ఏపీకి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు

- కేంద్రమంత్రిని కోరిన మంత్రి కందుల దుర్గేష్
- సానుకూలంగా స్పందించిన గజేంద్రసింగ్



ఉదయ్‌పూర్: ఉదయ్‌పూర్‌లో అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో బుధవారం రెండో రోజు జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మంత్రి కందుల దుర్గేష్ ఏపీ ప్రతిపాదనలు సమర్పించారు. తిరు పతిలో కల్నరీ ఇనిస్టిట్యూట్, అమరావతిలో పర్యాటక భవన్, రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ డ్రామా కేటాయించాలని కోరారు. త్వరలోనే తిరుపతి, విశాఖపట్నంలను ప్రపంచ పర్యా టక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఏపీ పర్యాటక విధానం భేష్ అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రశంసించారు. మంత్రి కందుల దుర్గేష్ వివరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల కేటాయింపుపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర విభజన తర్వాత పర్యాటక భవన్ తెలంగాణలోనే ఉండి పోయిందని ఈ క్రమంలో ఏపీకి మంజూరు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్ కు త్వరితగతిన ఆమోదం తెలిపితే తగిన సదుపాయాలు ఏర్పా టు చేస్తామని, తద్వారా పర్యాటకులకు అవసరమయ్యే సమాచారం లభించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతకు ముందు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులతో కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ గ్రూప్ ఫొటో దిగారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సహకరించాలని కోరారు.

**ఉదయపూర్ పర్యాటక ప్రాంతాల సందర్శన**

ఉదయపూర్‌లో కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలా, ఉదయపూర్ మాన్సూన్ ప్యాలెస్‌ను మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఆయా పర్యాటక ప్రాంతాల విశిష్టతను స్థానిక అధికారులు, గైడ్స్ వివరించారు. సరస్సుల నగరం ఉదయపూర్ అద్భుతంగా ఉందని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఇక్కడ పర్యాటక ప్రాంతాల్లో అవలంబిస్తున్న విధానాలు ఏపీలో అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశం లోని అత్యంత అందమైన నగరాల్లో సరస్సుల నగరంగా పేరు గాంచిన ఉదయపూర్ ఒకటని కొనియాడారు. పెద్ద రాజభవనా లు, ప్రశాంతమైన సరస్సులు, చారిత్రక కోటలు ఇక్కడి వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ పర్యాటక పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాల్లో ఇక్కడ అవలంబిస్తున్న విధానాలు అమలు చేస్తే బాగుంటుందని అనిపించిందని తెలిపారు.

# గురుకులాలు, వసతిగృహాలపై ప్రత్యేక శ్రద్ధ

- విద్యార్థులకు నాణ్యమైన విద్య, సౌకర్యాలు
- ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లు పెంచాం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



కర్నూలు (చైతన్యరథం): గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం కర్నూలు జిల్లా చిన్నటేకూరులోని అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమ స్యలు అడిగి తెలుసుకు న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, మెరుగైన వసతి కల్పిస్తున్నాం. అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం. రూ. 143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేపట్టాం. అనారోగ్యానికి గురైన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆసుపత్రుల్లో చేర్చి మెరుగైన వైద్యం అందిస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకు ఒక ప్రత్యేక వైద్యాధికారిని నియమిం చాం. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్య త్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి. విద్యార్థులు విద్యతో పాటు క్రీడ ల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట అంబేద్కర్ గురుకులాల కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్ ఉన్నారు.

# శ్రీశైలం ఆలయాన్ని దర్శించుకున్న ఆనం

- ప్రధాని పర్యటన ఏర్పాట్ల పరిశీలన



శ్రీశైలం(చైతన్యరథం): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామిని బుధవారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం శ్రీశైలం దేవస్థానానికి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిం చారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖ ర్‌రెడ్డి ఆయన వెంట ఉన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైలం ఆలయ పరిసరాలు ఉత్సవ వాతావరణంలో ముస్తాబు అయ్యాయి. మోదీ స్వామి వారి దర్శనానికి అనుగుణంగా ఆలయంలో ప్రత్యేక వేదికలు, ప్రాంగణాల అలంకరణ ఏర్పాట్లు చేయగా వాటిని మంత్రి పరిశీలించారు. శ్రీశైల దేవస్థానం అభివృద్ధి.. ప్రధానమంత్రి మోదీ సందర్శనతో తారస్థాయికి చేరుకుంటుందని మంత్రి ఆనం ఆశాభావం వ్యక్తం చేశారు.

# పొగాకు కంపెనీల ఆఫర్లకు దూరంగా ఉండాలి

- స్పాన్సర్ షిప్, ఒప్పందాలు, ప్రచారాలు తగ్గించాలి
- ప్రభుత్వ శాఖలకు వైద్య ఆరోగ్య శాఖ పిలుపు



అమరావతి (చైతన్యరథం): పొగాకు ఉత్పత్తిదారులు, కంపెనీల చిహ్నాలు, ప్రచారం ప్రభుత్వ శాఖల్లో లేకుండా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది. సదరు సంస్థ భాగస్వామ్యంతో క్రీడలు కానీ, సాంస్కృతిక, ఇతర ఎటువంటి కార్యకలాపాలను నిర్వహించొ ద్దని స్పష్టం చేసింది. పొగాకు వాడకం తగ్గింపు చర్యల్లో భాగంగా పొగాకు ఉత్పత్తిదారులు, కంపెనీలతో స్పాన్సర్ షిప్, ఒప్పందాలు చేసుకోకూడదని, ఇతర నియంత్రణ చర్యలు పాటించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేసింది. వీటిపై ప్రభుత్వ శాఖల అధికారులకు అవగాహన కల్పిం చే నిమిత్తం విజయవాడలో బుధవారం ప్రత్యేక కార్యశాలను (వర్క్ షాప్‌ను) వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించింది. బెంజిసర్కిల్‌లోని ఓ హోటలులో జరిగిన ఈ కార్యశాలకు పోలీసు, పంచాయతీరాజ్, పర్యాటక, మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ, పాఠశాల, ఇంట ర్, కళాశాల, సాంకేతిక విద్య శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) రూపొం దించిన ఎఫ్‌సీటీసీ (ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ అన్ టూబాకో కంట్రోల్) ఆర్టికల్ 5.3 అమలు గురించి ఈ కార్యశాలలో కేంద్ర ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్న వైటల్ స్ట్రాటజీస్ సంస్థ ముఖ్య ప్రతినిధులు డాక్టర్ అమిత్ యాదవ్, డాక్టర్ శివంకపూర్ మాట్లాడుతూ ప్రజారోగ్యంపై పొగాకు పరిశ్రమల ప్రభావం ప్రపంచ స్థాయిలో భారత్ 43వ స్థానంలో ఉంది. పొగాకు వాడకం వల్ల 1.3 మిలియన్ల ప్రజలు మరణిస్తున్నారు. పొగాకు వాడకంతో ఓరల్ క్యాన్సర్, ఊపిరితిత్తులు, ఇతర అనారోగ్య సమస్యలు తీవ్రమవు తున్నాయి. దేశ జనాభాలో 28 శాతం మంది పొగాకును ఏదోరకంగా వాడుతున్నారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న పొగాకు నియంత్రణ చర్యల్లో భాగంగా సదరు కంపెనీల ప్రచారాన్ని నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటుంది. డబ్ల్యూహెచ్ రూపొందించిన ఆర్టికల్–5.3 అమలు దేశంలోని 25 రాష్ట్రాల్లో అమలవుతుంది. ఇదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ శాఖలు కూడా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ వర్క్‌షాపులో వర్చువల్‌లో డబ్ల్యూహెచ్‌ఓ ప్రతినిధి ప్రవీణ్ సిన్హా పాల్గొనగా వైద్య ఆరోగ్య శాఖ టుబాకో కంట్రోల్ ప్రోగ్రాం రాష్ట్ర కో–ఆర్డినేటర్ డాక్టర్ ఈవూరు ప్రశాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి కల్తీ మద్యం తెచ్చింది జగనే : మంత్రి కందుల



కాకినాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం మద్యం విషయంలో పారదర్శకంగా పనిచేస్తుంటే వైసీపీ నాయకులు బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మద్యపాన నిషేధం విధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరిచారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కల్తీ మద్యం కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నవోదయం 2.0 ద్వారా నాటుసారాను పూర్తిగా నిర్మూలించామన్నారు. దాదాపు 21 జిల్లాలు నాటుసారా రహిత జిల్లాలుగా మార్చామని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో తప్పుడు పనులు చేసేవారిపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నా రు. ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లితే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

# జర్నలిజంలో నూతన ఒరవడి సృష్టించిన ఏబీఎన్ : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి 16వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ నేపథ్యంలో కేక్ కట్ చేసి ఏబీఎన్ - ఆంధ్రజ్యోతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నగర టీడీపీ అధ్యక్షులు గంటా రవి, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ పైల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి పాసీ అప్పలనాయుడు, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి సోము మహేష్, తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నానికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ వచ్చిందని తెలిసిన దగ్గర నుంచి వైసీపీ నేతలకి దడ మొదలైందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. గూగుల్ రాకతో దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు తొంగి చూస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దార్శనికత, లోకేష్ కృషిని లోకమంతా కొనియాడుతోందని వ్యాఖ్యానించారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. ఉత్తరాంధ్ర దశను, దిశను మార్చిన చంద్రబాబు, లోకేష్ రుణం తీర్చుకుంటామని నొక్కిచెప్పారు. ఏపీలో అభివృద్ధి జరుగుతున్న తరుణంలో వైసీపీ నేతల పిచ్చి మాటలు విని జాలిపడుతున్నామని చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఎంతగానో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# గూగుల్ రాకతో రాష్ట్రానికి దీపావళి ముందే వచ్చింది

## • టెక్కలిలో సంబరాలు నిర్వహించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



టెక్కలి (చైతన్యరథం): ఢిల్లీలో గూగుల్‌తో చారిత్రాత్మకు ఒప్పందం కుదుర్చుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో గూగుల్ చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకోవడం శు భపరిణామని నియోజకవర్గ టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో అమెరికా తర్వాత అతిపెద్ద ఏఐ హాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు సాంకేతిక దిగ్గజం గూగుల్ ప్రకటించిన సందర్భంగా టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండలంలో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుగా దీపావళి సంబరాలు నిర్వహించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ... కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తరుపున ఉత్తరాంధ్ర ప్రజల తరపున నారా చంద్రబాబునాయుడుకి మరియు నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశాఖను రాష్ట్ర సాంకేతిక రాజధానిగా పరిపుష్టం చేయడంలో ఇది కీలక ఘట్టమని అన్నారు. గూగుల్ పెట్టుబడి రాష్ట్ర అభివృద్ధిలో చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని టెక్కలి తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమంతు రామకృష్ణ, కోళ్ల లవకుమార్, మెండ దమయంతి, దల్లి ప్రసాద్ రెడ్డి, రెయ్యి ప్రీతిష్ చంద్ర, పరపటి చిన్నయ్య రెడ్డి, ప్రఫుల్ల పరిద, కెల్లి శ్రీరాములు, గండి సూర్యనారాయణ, కోరాడ రాంప్రసాద్, చల్ల అప్పన్న, గుజ్జురు సత్యనారాయణ, దారపు రాము, మక్కా శంకర్ రెడ్డి, పంగ మన్మద రావు, సీపాన వెంకటరావు, పోలాకి ఆనంద్, వాకాడ రామారావు, యాళ్ల మల్లేష్, చల్ల అప్పన్న, బొడ్డేపల్లి లచ్చు, పొట్నూరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖకు గూగుల్ రాకతో...యువత బైక్ ర్యాలీ



ఆనందపురం (చైతన్యరథం): విశాఖ జిల్లాలోని ఆనందపురం మండలం తరులవాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ నాయకులు బుధవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు ఆనందపురం కూడలి నుంచి తర్లివాడ గ్రామం వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ పాల్గొని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ ద్వారా సుమారు రూ.55 వేల కోట్ల పెట్టుబడులు తర్లవాడలో పెట్టనున్నారని పేర్కొన్నారు. దీంతో భీమిలి నియోజకవర్గం దిశ దశ మారనున్నట్లు పేర్కొన్నారు. తరులవాడలో డేటా సెంటర్ ఏర్పాటు కోసం 200 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందుకోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నాడు హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ నేడు విశాఖలో గూగుల్

## ●మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్ ఆధ్వర్యంలో సంబరాలు



అనకాపల్లి (చైతన్యరథం): యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోవైపు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు 12 నెలల పాటు శ్రమించి నేషనల్ పాలసీని మార్పులు చేయించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గూగుల్ డేటా సెంటర్ రూ.1,33 కొట్లు పెట్టుబడి పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థ ద్వారా 2 లక్షల మందికి ఉపాధి కల్పించే సంస్థతో ఢిల్లీలో ఎంవోయు కుదుర్చుకున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు వ్యాఖ్యానించారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ముందుగా బాణాసంచా జివ్వలు బాంబులు వెలిగించి కేక్ కటింగ్ చేసి కార్యకర్తలు నాయకులకు పంపిణీ చేసిన అనంతరం నాగ జగదీష్ మాట్లాడుతూ... దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐ ఇదే తొలిసారి అని, అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని నాగ జగదీష్ అన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుందని, నాడు హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ నేడు విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ సంస్థతో మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామని, ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతి పెద్దది, దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుందని, ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బోలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్య, విద్యరంగాలు మెరుగుపడతాయని నాగ జగదీష్ అన్నారు. ఈ సెంటర్ ద్వారా 12 దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్ బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనున్నారని నాగ జగదీష్ అన్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ : ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): సీఎం రిలీఫ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతావాది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంజీఆర్ వ్యాఖ్యానించారు. నియోజకవర్గం ఎల్.యన్.పేట మండలం బొత్తడిసింగి పంచాయతీ పూశం గ్రామానికి చెందిన నారా లింగం నాయుడు భార్య రమణనమ్మ మెదడు వాపు వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం నియోజకవర్గ శాసనసభ్యులు దృష్టికి తీసుకురాగా... ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,40,000 నిధులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తుందని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి మండల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి క్వాంటం టెక్నాలజీపై ఆధారపడింది

విశాఖపట్నం (చైతన్యరథం): భవిష్యత్తులో దేశాభివృద్ధి క్వాంటం టెక్నాలజీపై ఆధారపడి ఉందని జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. జేఎన్టీయూలో బుధవారం అడ్వాంట్ గ్లోబల్ ఫౌండేషన్ క్యూ క్లైవెన్స్ జేఎన్టీయూ సంయుక్తంగా అధ్యాపకులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉపకులపతి సుదర్శనరావు, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ కృష్ణయ్య హాజరయ్యారు. వీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్వాంటం టెక్నాలజీస్‌లో ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులకు సరైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు సరిపడే మేధా సంపత్తి గల వారిని తయారు చేసేందుకు ఏజీఎఫ్‌తో కలసి ఫ్యూచర్ స్కిల్స్ స్థాపిస్తామన్నారు.

### గూగుల్ రాకతో విజయనగరంలో సంబరాలు

ప్రసిద్ధి చెందిన సంస్థ గూగుల్ విశాఖపట్నం రానున్న నేపథ్యంలో విజయనగరంలో మంగళవారం రాత్రి సంబరాలు చేశారు. అశోక్ బంగ్లాలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# మహిళల ఆరోగ్యంగా ఉంటేనే కటుంబం సంతోషంగా ఉంటుంది : ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రత్తిపాడు (చైతన్యరథం): శంఖవరం మండలం కత్తిపూడి వర్తక సంఘం వారి కళ్యాణమండపంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు, అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ... పౌష్టికాహారం బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అత్యంత అవసరమని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుంది అన్నారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతను పురుషులూ అర్థం చేసుకోవాలని, వారు కుటుంబ ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. ఊబకాయం మరియు రక్తహీనత వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో సరైన ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. సాంకేతిక యుగంలో ఫాస్ట్‌ఫుడ్ కల్చర్ పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, సంప్రదాయ బలవర్ధక ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# గూగుల్ రాకతో రెండు లక్షల ఉద్యోగాలు కల్పన

**●కాకినాడలో సంబరాలు నిర్వహించిన టీడీపీ నేతలు**



కాకినాడ (చైతన్యరథం): ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ వల్ల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కలిపి మొత్తం రెండు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. ఈ గూగుల్ సంస్థను విశాఖకు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల నుండి సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్ ఎంతోగానో శ్రమించారని అది నేటికి సాకారము అవుతున్నట్లు చెప్పారు. బుధవారం కాకినాడ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మలతో కలిసి ఆ పార్టీ నేతలు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లక్షా 35 కోట్లతో గూగుల్ సంస్థ విశాఖలో భారీ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా లక్ష మందికి పరోక్షంగాను మరో 80 వేల మందికి పరోక్షంగాను ఉపాధి లభిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ వ్యవహరించిన కక్షపూరిత పాలన వల్ల రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు రాకపోగా 10 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. సీఎం చంద్రబాబు తనకున్న పరిచయాలతో రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి సంక్షోభంలో కూడా సంక్షేమాన్ని అందిస్తున్నారని చెప్పారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో ఇప్పటివరకు 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టు తీసుకురావడంలో విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వానికి జ్యోతుల నవీన్ కుమార్, సానా సతీష్ బాబు, కర్రి పద్మశ్రీ, వర్మలు హర్షం వ్యక్తం చేశారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తులో నిర్మించనున్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహ నమూనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ నమూనాలను సీఎం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో ప్రభుత్వం కేటాయించిన 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి నాటికి ఈ స్మృతివనంలో 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైస్‌గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు

**●కాకినాడలో జీఎస్టీ తగ్గింపుపై శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రత్యేక అవగాహన సదస్సు**



కాకినాడ (చైతన్యరథం): జీఎస్టీ తగ్గింపుతో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మరియు నిర్మాణ రంగానికి, మేలు చేసిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 14, 15, 16 డివిజన్ నందు సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకుని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే నిత్యవసర వస్తువులకు జీఎస్టీ తగ్గించిందని, జీఎస్టి తగ్గింపు కారణంగా నిర్మాణదారుకు ఖర్చు తగ్గుతుందని, నిర్మాణ రంగ ఖర్చులు తగ్గించి నూతన నిర్మాణాలకు ప్రోత్సాహం కల్పించిన కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వినియోగదారులకు తక్కువ ఖర్చుతో లాభం, భవిష్యత్తుకు మేలైన పెట్టుబడి పెట్టుకునే అవకాశం లభిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టి ద్వారా నిర్మాణ రంగానికి ఊతం లభించి, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలకు వ్యయం తగ్గి మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరదాడి శివ, మల్లాడి చిన్న, మల్లాడి రాజు, కోనాడ ప్రకాష్, పినపోతు రాము, మల్లాడి ఏడుకొండలు, పినపోతు జీవ రత్నం, పట్టా ధనలక్ష్మి, పాలెపు రాజు, వనమాడి కృపావర్మ, ఓలేటి పాండురంగడు, బలసాడి శ్రీను, మల్లాడి గంగాధరం, బలసాడి శ్రీను, కామాడి సుబ్బారావు, వనమాడి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జోగి ప్రయత్నం

**● మండిపడ్డ మైలవరం టీడీపీ నేతలు**



మైలవరం (చైతన్యరథం): నకిలీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేష్‌ను అరెస్ట్ చేయాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. తాను తవ్విన గోతిలో తానే పడ్డారని ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లుగా జోగి రమేశ్ వ్యవహారం ఉందన్నారు. బుధవారం జి. కొండూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నేతలు మీడియాతో మాట్లాడారు. “మద్యం కేసులో దొరికే సరికి కులం కార్డు వాడుతున్నారు. బిడ్డల సాక్షి. దేవుడిపై ప్రమాణం అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. నకిలీ మద్యం పేరిట కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు పక్కా పథకం రచించినా.. జనార్ధన్రావు వీడియోతో కథ అడ్డం తిరిగింది. దీంతో జోగి రమేశ్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నకిలీ మద్యం మకిలిని కూటమి సర్కారుకు అంటించి, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జోగి రమేశ్ వ్యూహరచన చేశారు. కానీ అదంతా బెడిసికొట్టింది. గత నెల 23న జోగి రమేశ్ నివాసంలో మద్యం కేసు ప్రధాన నిందితుడు జనార్ధన్రావును కలిసినట్లు బహిర్గతం అయింది. వాట్సాప్ చాట్ కూడా దీన్ని ధ్రువీకరించింది. నకిలీ మద్యం కేసులో సమగ్ర విచారణ జరిపి, చట్టప్రకారం జోగి రమేశ్ను అరెస్ట్ చేయాలి” అని జి. కొండూరు మండల తెదేపా నేతలు డిమాండ్ చేశారు.

# సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధిని అడ్డుకోవటం అసాధ్యం

**●కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం... సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం : టీడీపీ నేత నాగుల్ మీరా**



విజయవాడ (చైతన్యరథం): ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థ అయిన గుగూల్ కంపెనీ అభివృద్ధి చెందిన దేశాల్లో కాకుండా డేటా సెంటర్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కృషే కారణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా అన్నారు. వైజాగ్ లో లక్ష ముప్పై వేల కోట్ల రూపాయల పెట్టుబడితో గుగూల్ సంస్థ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ వల్ల దాదాపు లక్షమంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని నాగుల్ మీరా చెప్పారు. రాష్ట్రంలో గుగూల్ సంస్థ డేటా సెంటర్ నెలకొల్పేందుకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా బుధవారం గురునానక్ కాలనీ లోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ నాయకత్వంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్నారు. అమెరికాలోనే అతి పెద్ద సంస్థ గుగూల్ ను రాష్ట్రానికి తీసుకురావటంలో ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ విషయం సీఎం చంద్రబాబే స్వయంగా చెప్పి మంత్రి నారా లోకేష్‌ను ప్రశంసించారని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు సీఎంగా వుంటే ప్రపంచంలోని పెద్ద కంపెనీలన్నీ ఏపీ వైపు చూస్తాయనటానికి ఇదొక గొప్ప నిదర్శనమన్నారు. ప్రపంచ నలుమూలల ఐటీ రంగంతో పాటు ఇతర రంగాల్లో తెలుగు వారు రాణించటానికి ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. బెంగుళూర్, పుణే, చెన్నైకి పరిమితమైన ఐటి రంగాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి పరిచయం చేసిన నాయకుడు సీఎం చంద్రబాబు అంటూ కొనియాడారు. నేడు తెలంగాణ రాష్ట్రం కేవలం హైదరాబాద్ నగరం మీద ఆర్థికంగా ఆధారపడిన నేపథ్యం వుందంటే దానికి చంద్రబాబు విజన్ 2020 కారణమన్నారు. ఇక మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటంతో పాటు ఉద్యోగావకాశాలు కూడా రాష్ట్రంలోనే కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. వైజాగ్‌ను ఒక ఐటీ హబ్ గా తయారు చేయాలనే సంకల్పంతో మంత్రి నారా లోకేష్ ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తోందన్నారు. రాష్ట్రానికి ఇతర దేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు రావటానికి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగించటం కారణమన్నారు. వైసిపి అప్పుడు ఇప్పుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకూడదని కోరుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధిని ఆపటం అంటే సూర్యకాంతిని అరచేతితో ఆపినట్లేనన్నారు.

గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకరమైన పాలన సాగటంతోపాటు, రాష్ట్రానికి ఏ కంపెనీలు, పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. అంతే కాదు రాష్ట్రంలో వున్న అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీని కూడా బయటికి పంపించే ప్రయత్నం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పెట్టుబడి పెట్టాలనుకున్న పరిశ్రమలు, కంపెనీల నుంచి ఏదో ఆశించటంతో వాళ్లు వెనక్కి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు అవకాశం ఇచ్చినప్పుడు ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు కలిగేలా, రాష్ట్రానికి ఆర్థికంగా పరిపుష్టి ఇవ్వటానికి ప్రయత్నించాలన్నారు.

## శాస్త్ర సాంకేతిక రంగాల్లో కలాం సేవలు మరువలేనివి : యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాలలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం ఉదయం కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటింటికి దినపత్రికలు పంపిణీ చేయగా వచ్చిన డబ్బుతో చదువుకున్న కలాం దేశానికి రాష్ట్రపతిగా ఎనలేని సేవలందించారన్నారు. ఇస్రో చైర్మన్‌గా పనిచేసిన ఆయన భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో తిరుగులేని శక్తిగా నిలిపారని ప్రశంసించారు. పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో కలాం చూపిన తెగువ మరువలేనిదని, తద్వారా భారత శక్తి సామర్థ్యాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని గుర్తు చేశారు.



అహర్నిశలు దేశం కోసం శ్రమించిన కలాం లేని లోటు పూడ్చలేనిదని యార్లగడ్డ పేర్కొన్నారు.

## మేజర్ భరద్వాజ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

●దేశ సేవ కోసం నిలిచే ప్రతి పౌరుడి గుండె చప్పుడులో మేజర్ భరద్వాజ్ ఉంటారు

గుంటూరు (చైతన్యరథం): దేశ సేవ కోసం నిలిచే ప్రతి పౌరుడి గుండె చప్పుడు లో మేజర్ భరద్వాజ్ ఉంటారని, దేశం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం, సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జైసల్మేర్ జిల్లాలో ఆదివారం సైనిక విన్యాసాలు చేస్తూ వీరమరణం పొందిన ఆర్మీ అధికారి మేజర్ టీసీ భరద్వాజ్ అంతిమ యాత్ర శ్రీనివాసరావు పేట మహా ప్రస్థానం వరకు జరిగింది. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొని మేజర్‌కి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మేజర్ భరద్వాజ్ త్యాగం ఎప్పటికీ మరవలేనిది. ఇలాంటి వీర సైనికుల వల్లే మన దేశం సురక్షితంగా ఉందన్నారు. సైన్యంలో సేవ చేయడం అనేది అత్యున్నత త్యాగం. దేశం కోసం ప్రాణం అర్పించడం అంటే మనం ఊహించలేని ధైర్యం, నిబద్ధత. మేజర్ భరద్వాజ్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయి. ఎమ్మెల్యే



గళ్ళా మాధవి భరద్వాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఎప్పుడు అవసరమైన తన సహాయ, సహకారాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు.

## కల్తీ మద్యానికి ప్రధాన సూత్రధారి జోగి రమేష్ :ఇందిరా ప్రియదర్శి

మైలవరం (చైతన్యరథం): జోగి రమేష్ ఫ్రస్టేషన్ మాట్లాడుతున్నారు. తాను తవ్విన గోతిలోనే తాను పడిపోయారు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శి అన్నారు.. బుధవారం మైలవరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మైలవరం నియోజకవర్గ ప్రజలు ఆయనను తిరస్కరిస్తే, పెడనకు మారారు. 2024 ఎన్నికల్లో పెడనలో ఓటమి భయంతో మళ్లీ పెనమలూరుకు మారారు. అక్కడ కూడా ప్రజలు తిరస్కరించారు. వైసీపీ నాయకులు మాట్లాడే భాష వల్లే 2024 ఎన్నికల్లో పార్టీ 11 సీట్లకు పరిమితమైంది. వారు ఇకనైనా రోత భాషను మానుకోవాలి. వసంత కృష్ణ ప్రసాద్ ప్రజా నాయకుడు, ఎక్కడ నిలబడినా గెలుస్తారు. జోగి రమేశ్ ఆయన కాలి గోటికి కూడా సరిపోరు. తంబళ్లపల్లె, ఇబ్రహీం పట్నంలో కల్తీ మద్యం కుంభకోణానికి జోగి రమేశ్ సూత్రధారి అని ఆరోపణలు ఉన్నాయి. జనార్ధన రావు, జోగి రమేశ్ వాట్సాప్ చాట్లు, కాల్ లిస్టులు ప్రూఫ్‌లతో సహా బయటపడ్డాయి. ఇంకా ఎందుకు గింజుకుంటున్నారో అర్థం కావట్లేదు. వైసీపీ హయాంలో గౌతు శిరీష వైసీపీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని, ఆమెను మానసికంగా వేధించారు. సీఐడీ పోలీసులు ఆమెను వివిధ రకాలుగా ఇబ్బంది పెట్టారు.



విచారణ పేరుతో పలాస నుంచి విజయవాడకు తీసుకువచ్చి హింసించారు. వైసీపీ నాయకులకు ఉచ్చు బిగిస్తే మాత్రం కులం కావాలి, కానీ బడుగు బలహీన వర్గాలపై మొసలి కన్నీరు కారుస్తారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లుగా చూస్తోంది.

## గూగుల్ రాకతో విశాఖపట్నంలో హైటెక్ విప్లవం

● విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు రావడం ఖాయం : వీరంకి గురుమూర్తి



నందికొట్కూరు (చైతన్యరథం): ప్రపంచంలో ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ క్లౌడ్ సంస్థ 1.33 లక్షల కోట్ల పెట్టుబడి, 2 లక్షల మందికి ఉద్యోగ కల్పనతో, విశాఖపట్నంకు నూతనంగా రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు సాంకేతికపరంగా ఎంతో మేలు చేకూరుస్తుందని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తీసుకువచ్చి హైదరాబాదును సైబరాబాద్‌గా ఏ విధంగా అభివృద్ధి చేశారో అదే విధంగా నేడు కూడా నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు అదే విధంగా నేడు విశాఖపట్నం సాంకేతిక నగరంగా అభివృద్ధి చేసేందుకు వారిరువురు కృషి అభినందనీయం అన్నారు. విశాఖపట్నంకు సాంకేతిక టెక్నాలజీ రాకతో నవ్యాంధ్రప్రదేశ్‌లో సాంకేతిక పరంగా ఎంతో మార్పులను ప్రజలు చూస్తారని గురుమూర్తి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే విధంగా నారా చంద్రబాబునాయుడు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సాధించటంతో పాటు ఆయా పరిశ్రమలు సాంకేతపరంగా అభివృద్ధి చెందినందుకు గూగుల్ క్లౌడ్ సంస్థను విశాఖకు తీసుకురావటం బహు ప్రశంసనీయమని పేర్కొన్నారు. దీనితో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి కృషి ఫలిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి పరిశ్రమల నిర్మాణానికి వేగంగా అనుమతులు సింగల్ విండో క్లియరెన్స్ అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకత్వం ఉండటంతో రాష్ట్రానికి గూగుల్ టిసిఎస్ ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని గురుమూర్తి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులకంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 16 నెలలోనే 11.20 లక్షలు కోట్లు పెట్టుబడులు, వచ్చాయని, వీటితో సుమారు పది లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు భవిష్యత్తులో కల్పించడం జరుగుతుందని అన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు దేశప్రజలకు తెలిసేలా చేయడమే ప్రధాని పర్యటన లక్ష్యం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక కార్యక్రమం.. సీమ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదం చేస్తుంది



చిలకలూరిపేట (చైతన్యరథం): జీఎస్టీ శ్లాబుల తగ్గింపు చరిత్రాత్మక నిర్ణయమని, ఇంత మంచి సంస్కరణ యొక్క ఫలితాలు ప్రజలు అందరూ పొందాలన్న సదాశయంతోనే ప్రధాని మోదీ పర్యటనను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నేడు కర్నూలులో జరిగే ప్రధాని నరేంద్రమోదీ పర్యటన ఏర్పాట్లలో భాగంగా ప్రత్తిపాటి బుధవారం స్థానికంగా ఏర్పాటుచేస్తున్న బహిరంగ సభను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. సభా నిర్వహణ.. భద్రతా ఏర్పాట్లు.. ప్రజలకు కల్పించాల్సిన వసతులు.. పార్కింగ్ నిర్వహణపై ప్రత్తిపాటి, నేతలు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోదీ సభ రాయలసీమ ప్రాంతంలో కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు బీజం వేస్తుంది.. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాహితం కోసం చేపట్టిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే కూటమిప్రభుత్వం స్వయంగా ప్రధానమంత్రి పర్యటనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణ ప్రయోజనాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలు ప్రభుత్వాలు అందిస్తున్న ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దేశంలోని 141 కోట్ల మంది ప్రజలకు జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు తెలిసేలా చేయడమే ప్రధాని మోదీ పర్యటన ప్రధాన లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు. రాయలసీమలో జరిగే ప్రధాని సభ నూతన చరిత్రకు నాంది పలుకుతుందని, సీమ ప్రజలకు మేలుచేసేలా ఈ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందన్నారు. మోదీ ప్రారంభించే వేలకోట్ల ప్రాజెక్టులు.. చేసే శంకుస్థాపనలు రాష్ట్ర ప్రగతి అధ్యాయంలో కొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా నిలుస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## మహిళలను దూషించి కప్పిపుచ్చుకునేందుకు ఆరోపణలు చేస్తున్న బొల్లా

● క్షమాపణలు చెప్పకుండా ఆరోపణలు చేయడం దుర్మార్గం : మక్కెన



వినుకొండ (చైతన్యరథం): మహిళలను కించపరిచే విధంగా మీడియా సాక్షిగా వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అంశాన్ని కప్పిపుచ్చుకునేందుకు నిరాధారమైన ఆరోపణలు చేయటం సిగ్గుచేటని జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. వినుకొండ పట్టణములోని చీఫ్ విప్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మక్కెన మాట్లాడుతూ బొల్లా బ్రహ్మనాయుడు నూటికి వచ్చినట్లు పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎక్సైజ్ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడిన బ్రహ్మనాయుడు ఆడవాళ్లు మందు తాగుతున్నారని, వారి ప్రవర్తనను ప్రజలకు చెబుతున్నారని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన బొల్లా భేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పకుండా నా మాటలను టిడిపి వాళ్లు వక్రీకరించారని, నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ కప్పిపుచ్చుకోనేందుకు దాటవేసే ప్రయత్నం చేయటం నీచమైన చర్య అన్నారు. బొల్లా స్పష్టంగా మాట్లాడిన మాటలు వీడియో రికార్డు అయ్యాయని, వాటిని టిడిపి, కూటమి నాయకులు మార్ఫింగ్ చేసి ఉంటే నిజ నిర్ధారణకు పంపుదామని నీ నిజ స్వరూపం తేటతెల్ల మవుతుందన్నారు. నేను చేపల వ్యాపారం చేస్తున్నానని, సొసైటీ బైలా ప్రకారం పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. నిజాయితీగా చేస్తున్న చేపల వ్యాపారాన్ని మీరు వక్రీకరించి ఆరోపించడం దుర్మార్గం అన్నారు. ఎదుటి వారి వ్యాపారాల గురించి మాట్లాడేటప్పుడు నీ వ్యాపారం ఏంటో చెప్పాలని మక్కెన ప్రశ్నించారు.

## నాటకాలకు పునరుజ్జీవం కల్పిస్తాం : మన్నవ



గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో "నారా చంద్రబాబు నాటకోత్సవం - 2025" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. నాటక ప్రదర్శనలు చేసిన వారికి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... సమాజంలోని మంచి, చెడులను వివరిస్తూ ప్రజలకు మార్గదర్శకత్వం చూపించే దీక్ష రూపమైన నాటకం కాలక్రమేణా కనుమరుగవుతుండగా, ఆ నాటకాలకు పునరుజ్జీవం కల్పించి వాటికి పూర్వ వైభవం తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

# గూగుల్ పై జగన్ ముఠాకు కడుపు మంట

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



సర్వేపల్లి, (చైతన్యరథం): విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందన్నారు. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందన్నారు. జగన్ రెడ్డి బ్యాచ్ గుట్టును రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకున్నట్టున్నారన్నారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా వారి చరిత్రనే గూగుల్ చూపిస్తోందన్నారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందన్నారు. అందుకనే గూగుల్ అంటేనే కడుపు మంటతో రగిలిపోతున్నారన్నారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం గొప్ప విషయమన్నారు. మంత్రి లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందన్నారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితో పాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందన్నారు. రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఇంత కడుపుమంటతో రగిలిపోయే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పుకోవాల్సివచ్చినందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు. అటువంటి వ్యక్తి మళ్లీ సీఎంని అవుతానని కలలు కనడం మరింత దుర్మార్గమన్నారు.



## నగరపాలక సంస్థలో ఘనంగా ఆయుధ పూజ

తిరుపతి, (చైతన్యరథం): నగరపాలక కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఘనంగా ఆయుధపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్. మౌర్య, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్, అధికారులు పాల్గొని వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా నగరపాలక సంస్థలో అన్ని వాహనాలకు, మూడు కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన వాహనాలకు పూజలు నిర్వహించి ప్రారంభించామని తెలిపారు.రోడ్ రిపేర్ మిషన్, లాడర్, ఇంటింటి చెత్త సేకరణకు విజయదశమి లో మనం వినియోగించే పనిముట్లు, యంత్రాలకు పూజలు నిర్వహిస్తామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్లో అవార్డులు సాధించించడం సంతోషమని అన్నారు. కమిషనర్ తో పాటు అధికారులు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసిమ్, డీఈలు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు 3 బస్తాల యూరియా అందిస్తాం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడి



కోవూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రైతు సంక్షేమ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రానున్న రబీ సీజన్ కోసం నార్లు పోసుకున్న రైతులకు ఆమె యూరియా కార్డులు పంపిణీ చేశారు. కోవూరు నియోజకవర్గంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని ఆమె భరోసా యిచ్చారు. ప్రతి ఎకరాకు 3 బస్తాల చొప్పున యూరియా అందచేస్తామని ఎమ్మెల్యే హామీ యిచ్చారు. యూరియా అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రానున్న రబీ సీజన్ లో కోవూరు నియోజకవర్గ 78 వేల ఎకరాల సాగు భూమి వుందని రైతాంగ అవసరాల కోసం 10 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని ప్రస్తుతం 11 వందల మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీకి సిద్ధంగా వుందని వివరించారు. అధికారులు చొరవ తీసుకొని ప్రకృతి వ్యవసాయ విధానం దిశగా రైతులను ప్రోత్సహిస్తూ సేంద్రియ ఎరువుల వాడకం పెంచేలా కృషి చేయాలని సూచించారు. నాడు మైక్రోసాఫ్ట్ రావడంతో హైదరాబాద్ దేశంలోనే సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి కేర్ ఆఫ్ అడ్రెస్‌గా ఎలా మారిందో ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నో అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారనుందన్నారు. సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్ కృషి ఫలితంగానే గూగుల్ క్లౌడ్ విశాఖలో ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం అయిందన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ సూర్య కుమారి, అగ్రికల్చర్ ఎ డి అనిత, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు చెముకుల శ్రీనివాసులు, బెజవాడ వంశి కృష్ణా రెడ్డి, గోవర్దన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు, సత్యం రెడ్డిలతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు టీడీపీ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు,

## ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ ఏఐ హబ్ కీలకపాత్ర



రాయచోటి, (చైతన్యరథం):ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ ఏఐ హబ్ కీలకపాత్ర పోషిస్తుందని రాష్ట్ర డెయిరీ ఛైర్మన్ నాగేశ్వర నాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విశాఖ ఏఐ హబ్ కేవలం ఆంధ్రప్రదేశ్ కే కాదని, యావత్ భారతదేశానికి చారిత్రాత్మకమైందన్నారు. గూగుల్ డేటా సెంటర్ గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విస్తృతమైన సేవలను అందిస్తుందన్నారు. న్యూఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హోటల్‌లో విశాఖ ఏఐ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ ప్రతినిధి బృందం నడుమ కీలక అవగాహన ఒప్పందం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, విద్యాశాఖ మంత్రి లోకేష్, కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు పలువురు పెద్దలు పాలొన్నారన్నారు.

## సూపర్‌గా జీఎస్టీ సంస్కరణల ర్యాలీ

పూతలపట్టు, (చైతన్యరథం): బంగారుపాళ్యం మండల కేంద్రంలో బుధవారం సూపర్, సూపర్ సేవింగ్స్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ బంగారుపాళ్యం మండల కేంద్రంలో జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, మహిళలు, ప్రజలు, అధికారులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా కిరాణా దుకాణాలు, వస్త్రా దుకాణాల వద్ద జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను దుకాణదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, గంగాధర నెల్లూరు పరిశీలకుడు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు



వెంకటేష్ చౌదరి, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ నారాయణరావుపేట ప్రజలకు ఊరట కలిగేలా, ఎన్నో ఏళ్లుగా అధ్వాన్నంగా ఉన్న కల్వర్టు పనులు, పైన గ్రిల్/ మ్యాన్ హెూల్ పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమాన్ని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ముందుండి పనులు చేపట్టారు.

# అభివృద్ధి పథానికి చిరునామా సీఎం చంద్రబాబు



ఉదయగిరి, (చైతన్యరథం): అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు అని గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ విశాఖపట్నం కేంద్రంగా 1.33 లక్షల కోట్లు పెట్టుబడితో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచం మొత్తం సిటీ ఆఫ్ డెస్టినీగా విశాఖ వైపు చూసేల చొరవ చూపారన్నారు. ప్రపంచంలో అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతోందన్నారు. దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందన్నారు. యువతకు ఉపాధి కల్పించే సంకల్పంతో మంత్రి నారా లోకేష్ 12 నెలల పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి రెండు లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేయడం ఆయనకే సాధ్యమైంది అన్నారు, ప్రపంచ దేశాలలో అమెరికా తర్వాత అతిపెద్ద గూగుల్ క్లౌడసంస్థ శాఖలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. దేశం మొత్తం గర్వించే సమస్త రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ ప్రైవుడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సమస్త పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు.




గంగాధర నెల్లూరు మండలం కేంద్రంలో జీఎస్టీ అవగాహన ర్యాలీ నిర్వహించిన ప్రభుత్వ విప్‌గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్

# అభివృద్ధికి చిరునామా.. సీఎం చంద్రబాబు జమానా

## అదిగో హైటెక్ సిటీతో హైదరాబాద్.. ఇదిగో గూగూల్‌తో వైజాగ్: సర్వేపల్లి ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు, (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చినట్టుగానే, ఇప్పుడు వైజాగ్‌కు గూగూల్ సంస్థను తీసుకొచ్చారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపునకు, దార్శనికతకు ఇంత కన్నా నిదర్శనం మరొకటి ఉండదన్నారు. ప్రతిష్టాత్మక సాఫ్ట్‌వేర్ సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఒక్క గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ సంస్థ విశాఖలో ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఐదేళ్లలో 1లక్ష 33వేల కోట్ల పెట్టుబడులను ఆ సంస్థ పెట్టనుందన్నారు. దీని ద్వారా అమెరికా తరువాత ప్రపంచంలోనే ఆ సంస్థ నిర్మించే అతి పెద్ద ఏఐ హబ్‌గా విశాఖపట్నం యూనిట్ నిలుస్తుందన్నారు. 2 లక్షల మందికి ఉపాధి కల్పించే 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి లోకేష్ కృషి అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబానికి కృత్రిమ మేథ ఫలాలను చేరువగా తీసుకురావడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుందన్నారు. భావితరాల కోసం తండ్రీ తనయులు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. రానున్న మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రానికి మరిన్ని పెటుబడులు వస్తాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# కేడరే టీడీడీకి పునాది

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించి అకాల మరణం పొందిన తెలుగుదేశం నాయకుల కుటుంబాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన బుచ్చిరెడ్డి పాళెం మండలం సాల్మన్ పురం గ్రామానికి చెందిన రఘురామి రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ఆమె సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వవ్వేరు గ్రామానికి చెందిన రఘు శేఖర్ రెడ్డి, సయ్యద్ ఆరిఫా అనే టీడీపీ కార్యకర్తల మరణం పట్ల తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనారోగ్య కారణాలతో మృత్యువాత పడ్డ టీడీపీ కార్యకర్త కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన పన్నెం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. పిడుగుపాటుకు గురై అకాల మరణం పొందిన కోవూరు మండలం వేగూరు గ్రామ హరిజనవాడకు చెందిన వెంకయ్య మరియు వేగూరు గ్రామానికి చెందిన నీటి సంఘ డైరెక్టర్లు రామిశెట్టి నాగేశ్వర రావు, మాచవరం లక్ష్మయ్యల మరణం పట్ల ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాలతో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులకు పార్టీ అండగా వుంటుందన్నారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులని తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పని చేసిన వవ్వేరు, వేగూరు మరియు సాల్మన్ పురం గ్రామాలలో మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, నాయకుల సేవలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు టీడీపీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, కోవూరు టీడీపీ మాజీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, సాల్మన్ పురం. వేగూరు సర్పంచులు ఓడ పెంచలయ్య, కరేటి అమరావతి, బీజేపీ నాయకులు మనోహర్, టీడీపీ నేత కరేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రాయలసీమకు ప్రధాని మోదీ రాక... ఏపీ పర్యాటక ప్రగతికి ఏరువాక

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆశాభావం



దర్శి, (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు పర్యటనను విజయవంతం చేయాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాయలసీమ వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలను గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించడం శుభపరిణామమన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కృషితో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక నూతన పాలసీలు సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని తెలిపారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసుకునేందుకు ఢిల్లీలో ఒప్పందం చేసుకోవడం చారిత్రాత్మకమన్నారు. ఇందులో ఐటీ మంత్రి లోకేష్ బాబు కృషిని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ప్రశంసించాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు. మోదీ ప్రారంభించే అభివృద్ధి కార్యక్రమాలతో తిరుపతి, శ్రీశైలం లాంటి ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఈ నేపథ్యంలి రాయలసీమను టూరిజం డెస్టినేషన్‌గా మార్చుకోగలుగుతామన్నారు.

# సీఎం చంద్రబాబును చూస్తే వైసీపీ మఠాకు కడుపు మంట

## నుడా చైర్మన్ కోటంరెడ్డి మండిపాటు



నెల్లూరు, (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడు సమర్థతతో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని వైసీపీ నేతలకు కడుపు మండుతోందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. విశాఖపట్నంలో 1.31 లక్షల కోట్లు పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చెయ్యడం ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని కోటంరెడ్డి అన్నారు. ఏపీని ప్రపంచ నిలిపిన సమర్థత కలిగిన నాయకుడు సీఎం చంద్రబాబు అని కోటంరెడ్డి కొనియాడారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు యువనేత లోకేష్‌తో పాటు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ విమర్శించే నైతిక అర్హత వైసిపి నేతలకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై కోటంరెడ్డి స్పందించారు. కొందరి అధికారుల తప్పిదాల వల్లే రేషన్ అక్రమ రవాణా జరుగుతుందన్నారు. వారు సక్రమంగా వ్యవహరించడం లేదని మాత్రమే మాట్లాడానని కోటంరెడ్డి అన్నారు. ఇందులో తాను ఏ ఒక్కరినీ ఉద్దేశించి విమర్శలు చేయలేదన్నారు. జనసేన నేతలన్ని గానీ, కార్యకర్తల గురించి తాను ఎక్కడా మాట్లాడలేదన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అంటే తనకు ఎంతో గౌరవం అని అయన అన్నారు. తన మాటలకు మంత్రి బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నట్లు కోటంరెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని బాధలోనే తాను మాట్లాడానని కోటంరెడ్డి కోరారు.



# బీసీ, ఎస్సీ హాస్టళ్ల ఆకస్మిక తనిఖీ

## మెనూ అమలుపై ఆరా తీసిన మంత్రి సవిత

కర్నూలు, (చైతన్యరథం): కర్నూలు జిల్లా కేంద్రంలోని బీసీ,ఎస్సీ బాలికల హాస్టళ్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో హాస్టళ్లలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు బాగా చదువుకోవాలని సూచించారు. హాస్టల్‌లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు మంత్రి సవిత తన ఫోన్ నెంబర్ ఇవ్వడం విశేషం. అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన అన్నా క్యాంటీన్‌ను సందర్శించారు. క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో కలిసి భోజనం చేసి, భోజనం ఎలా ఉంది, ఏం చేస్తున్నారు, ఎక్కడి నుంచి వచ్చారు అంటూ వారిని అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారంతా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై ఆనందం వ్యక్తం చేశారు.

# ఇళ్ల నిర్మాణాల్లో అవినీతికి తావు లేదు

కనగానపల్లి, (చైతన్యరథం): గత ప్రభుత్వంలో జరిగినట్టుగా ఇళ్ల నిర్మాణాల్లో అవినీతికి తావు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు. కనగానపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం, వ్యవసాయం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, పౌరసరఫరాలు, రెవెన్యూ, ప్రాథమిక విద్య, విద్యుత్, డీఆర్డీఏ వెలుగు పథకం, స్త్రీ, శిశు సంక్షేమం, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖలపై సమీక్ష జరిగింది. తాగునీరు, పారిశుద్ధ్యం గురించి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చేయాలన్నారు. కేఎన్ పాళ్యం, నెమలివరం ఎస్సీ కాలనీల్లో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కింద డబ్బు అందని వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈక్రాప్ బుకింగ్ కూడా పూర్తి స్థాయిలో జరగాలన్నారు. గృహనిర్మాణశాఖ పై సమీక్ష నిర్వహించిన సమయంలో బిల్లుల ఆలస్యం గురించి చర్చించారు. ఒక ఇంటికి ఇంత డబ్బు వసూళ్లు చేస్తున్నట్టు కొందరు వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు మీద ఆరా తీశారు. అయితే ఎక్కడా డబ్బు తీసుకోలేదని అధికారులు తెలిపారు.

# ప్రధాని మోదీ పర్యటనను జయప్రదం చేయండి

ఆస్పరి, (చైతన్యరథం): సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలంలో ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల నాయకులతో ఎండిఓ ఆఫీస్‌లో నాయకులకు క్లస్టర్లకు యూనిట్లకు బిఎల్ఏలకు వివిధ హోదాలో ఉన్న నాయకులకు అందరికీ దిశా నిర్దేశించారు. విలేఖరులతో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి బహిరంగ సభ జయప్రదం చేసి అందరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో, ఆలూరు కోఆర్డినేటర్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు గారు, ఆలూరు నియోజకవర్గం అబ్జర్వర్ గంజే నాగరాజు గారు, టిడిపి రాష్ట్ర ఈడిగ సాధికారిత సమితి సభ్యుడు వేణుగోపాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్లు మండల కన్వీనర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.



# మరణశిక్ష అమలు తీరు మారాలి

## పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ

దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషపై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే మరణశిక్ష అమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీనికి ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా



లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది.ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిష్ మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా! లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. "అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలింది? అని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్ళి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరపున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే. పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని, దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరపు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. "కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారింది" అని వ్యాఖ్యానించింది. అయితే. ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

# వ్యూహకర్త పీకే గేమ్ ఛేంజర్ అవుతారా

## వేడెక్కుతున్న బిహార్ ఎన్నికల వాతావరణం

అనేక పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించిన ప్రశాంత్ కిశోర్. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఇటీవల ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగిన ఆయన, రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి స్వరాష్ట్రం బీహార్లో పోటీకి సిద్ధమయ్యారు. పార్టీ విజయం కోసం వ్యక్తిగత పోటీకి దూరమయ్యారు. ఎన్నికల విషయంలో మునుపటి అనుభవం, పుట్టిన నేలపై అభిమానంతో ముందుకెళ్తున్నారు. ఈ ఎన్నికల్లో పీకే గేమ్ ఛేంజర్ అవుతారా? లేదా? అనే విషయం ఆసక్తిగా మారింది.

**ఆ పార్టీలచే హవా..!**

దశాబ్దాలుగా బిహార్లో కొన్ని పార్టీల హవానే కొనసాగుతోంది. లాలూ కుటుంబం దాదాపు పదమూడేళ్ళ పాలించగా, నీతీశ్ కుమార్ 18 ఏళ్లుగా అధికారంలో ఉన్నారు. ఇప్పటికీ అభివృద్ధి విషయంలో బిహార్ వెనుకంజలో ఉందని నివేదికలు ఉన్నాయి. నిరుద్యోగం, వలసలు, అభివృద్ధికి సంబంధించి పార్టీలవి రొటీన్ ప్రకటనలే. ఇటువంటి సమయంలో సరికొత్త రాజకీయ పంథాలో బిహారీల్లో ఆశలు చిగురించే



ప్రయత్నం చేస్తున్నారు. పీకే కులం, కుటుంబ రాజకీయాల నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించాల్సిన అవసరం ఉందని పిలుపునిస్తున్నారు. ఊరూరా పాదయాత్రలు చేస్తూ, నిరుద్యోగం, సుపరిపాలన, సామాజిక న్యాయం, యువత, మహిళా సాధికారత వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల తన వ్యూహాలకు మరింత పదును పెట్టిన ఆయన, డిప్యూటీ సీఎం సహా అగ్రనేతల అవినీతిపైనా తీవ్ర ఆరోపణలు చేసి రాజకీయాలను మరింత వేడెక్కించారు.

పాదయాత్రతో మొదలుపెట్టి, ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికినట్లు ప్రకటించిన పీకే, రెండు, మూడేళ్ల క్రితం నుంచే బిహార్‌పై శ్రద్ధపెట్టారు. 2022లో పశ్చిమ చంపారన్ జిల్లాలో పాదయాత్ర చేపట్టి, వందల కిలోమీటర్లు తిరిగి క్షేత్రస్థాయి పరిస్థితులను కళ్లారా చూసే ప్రయత్నం చేశారు. అత్యంత పేద, బలహీన రాష్ట్రంగా ఉన్న బిహార్ రూపురేఖలను మార్చాలని నిశ్చయించుకున్నానని అప్పట్లో చెప్పారు. ఏడాది క్రితం... (అక్టోబర్ 2, 2024) జన్సురాజ్ పార్టీని స్థాపించారు. సామాజిక వేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పరిచయం చేశారు. స్థానిక పార్టీలు సామాజిక వర్గాల చుట్టూనే ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తుంటాయి. యాదవ్ (14శాతం), కుష్వాహా (4.2 శాతం), బ్రాహ్మణులు (3.6శాతం), కుర్మీ, భూమిహార్లు ప్రధాన కులాలుగా ఉన్నాయి. రాష్ట్ర రాజకీయాలు కొందరి చేతుల్లోనే బందీగా ఉన్నాయని ఆరోపిస్తున్న పీకే.. వంశపారపర్య రాజకీయాలు, మాఫియా, పార్టీలు మారే అవినీతిపరులు, నేరస్థులు రాష్ట్రానికి శాపంగా మారారని చెబుతున్నారు.

# స్లీపర్ బస్సుల భద్రతపై మళ్లీ చర్చ

## రాజస్థాన్ ప్రమాదంలో 20 మంది సజీవదహం నేపథ్యం



రాజస్థాన్లో జరిగిన బస్సు ప్రమాదంలో దాదాపు 20 మంది. ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. స్లీపర్ బస్సుల భద్రతపై మళ్లీ చర్చ మొదలైంది. ఇలాంటి బస్సులు చైనాలో ఎక్కువగా ఉన్నాయి.. అయితే ప్రమాదాల దృష్ట్యా 2012 నుంచి స్లీపర్ బస్సుల రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. పాతవి మాత్రం తిరుగుతున్నాయి..

డిజైన్ మారాలి

రెండు దశాబ్దాల ముందు వరకు మన దేశంలో మాములు లగ్జరీ బస్సులే తిరుగుతూ ఉండేవి. అనంతరం సుదూర ప్రయాణాలు పెరగడంతో ప్రయాణికుల సౌకర్యం కోసం స్లీపర్ బస్సులు వచ్చాయి. విదేశీ కంపెనీలు రావడంతో పాటు మెరుగైన జాతీయ రహదారులతో బస్సుల వేగం కూడా పెరిగింది. లగేజ్కు వాహనం కింది భాగంలో స్థలం కేటాయించడంతో బస్సు ఎత్తు బాగా పెరిగింది. దీంతో ప్రమాదం జరిగినా అంత ఎత్తు నుంచి దూకడు సవాల్‌గా మారింది..

మల్టీ యాక్సిల్ బస్సులతో పాటు ఈ అధునాతన బస్సుల్లో 30 నుంచి 35 వరకు సీటు, స్లీపర్, సామర్థ్యముంది. అయితే లోపల నడిచే దారి ఇరుకుగా ఉంటుంది. దీంతో ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులు బయటకు రావడం ఇబ్బందిగా మారుతోందనే వాదన ఉంది.

**చైనాలో నిషేధం..**

చైనాలోనూ ఇలాంటి తరహా బస్సులు వేలల్లో ఉన్నాయి. అయితే ప్రమాదాలు పెరగడంతో 2012 నుంచి ఈ తరహా కొత్త బస్సుల రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. మరికొన్ని దేశాల్లో డిమాండ్ లేక నిలిపివేశారు.

**ఫైర్ ప్రూఫ్ ఉండాలి...**

బస్సుల్లో అగ్నిమాపక నిరోధక వ్యవస్థ ఉండాలి. బస్సులను కూడా ఫైర్ ప్రూఫ్ గా నిర్మించాలి. ప్రమాదం జరిగితే ఎలా తప్పించుకోవాలి అన్న అంశంపై ప్రయాణికులకు అవగాహన కల్పించాలని రహదారి భద్రతా నిపుణులు సూచిస్తున్నారు.

# నేను కర్నూలులో ఉంటాను

## తెలుగులో ప్రధాని మోదీ ట్వీట్



కర్నూలు పర్యటన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ట్వీట్ చేశారు. "అక్టోబర్ 16న నేను ఆంధ్రప్రదేశ్‌లో ఉంటాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానంలో పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి" అని 'ఎక్స్'లో ప్రధాని పేర్కొన్నారు. రేపు అక్టోబర్ 16న నేను ఆంధ్రప్రదేశ్‌లో ఉంటాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానంలో ప్రార్థనలు చేస్తాను. ఆ తర్వాత, కర్నూలులో 13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు లేదా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతోపాటు మరిన్ని రంగాలను సంబంధించినవి.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు ఏపీ సర్కారు అన్ని విధాలా ఏర్పాటు చేసింది. రాష్ట్ర మంత్రుల ఉన్నత స్థాయి బృందం ఇప్పటికే నంద్యాలకు చేరుకొని ఏర్పాట్లపై సమీక్షించింది. మోదీ పర్యటనను చరిత్రాత్మక పర్యటనగా గుర్తుండిపోయేలా విజయవంతం చేయాలని మంత్రులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల శ్రేణులు ఎలా పనిచేయాలనే దానిపై దిశానిర్దేశం చేశారు.

# 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర

## - ఇస్రో చైర్మన్ డాక్టర్ వీ నారాయణన్ వెల్లడి



అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు. చేపట్టినట్లు ఇస్రో చైర్మన్ వి నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, 2036లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2005. నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామన్నారు. అంతరక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 3047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి నారాయణన్ గగన్యాన్లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం. విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

# పాక్‌ను అమ్మేశారా?

## ట్రంప్‌ను అతిగా పొగిడిన షరీఫ్‌పై విమర్శలు?



ఇజ్రాయెల్– హమాస్‌ల యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టులోని షర్మ్–ఎల్– షేక్‌లో శాంతి ఒప్పందం జరిగిన సందర్భంలో.. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగంలో ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తడంపై స్వదేశంలోనే పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ట్రంప్ చేతిలో కీలుబొమ్మలా మారి.. పాక్‌ను మ్మేశారంటూ నెటిజన్లు షరీఫ్‌పై దుయ్యబట్టారు. అమెరికా అధ్యక్షుడిని షరీఫ్ అంతలా పొగడాల్సిన అవసరం ఏముందని.. ఆయన చర్యలు విదేశాల్లో తమ దేశాన్ని అవమానపరిచినట్టు ఉన్నాయని పాక్ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయంపై పాక్‌కు చెందిన చరిత్రకారుడు అమర్ అలీ జాన్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.... సమయం దొరికినప్పుడల్లా షరీఫ్ అనవసరంగా ట్రంప్‌ను ప్రశంసిస్తుండడం పాకిస్థానీయులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. ఇతర దేశాల పర్యటనకు వెళ్లినప్పుడల్లా షరీఫ్.. ట్రంప్ దృష్టిలో పడడానికి ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారని.. వాటివల్ల ప్రపంచ దేశాల ముందు ఆయన చులకనవుతారని ఓ నెటిజన్ విమర్శించారు.

**షరీఫ్ ట్రంప్‌ను ఏమని పొగిడారంటే?**

“చరిత్రలో గొప్ప రోజులలో ఈరోజు ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తర్వాత గాజాలో శాంతి సాధన సాధ్యమైంది. ఆయన నిజంగా శాంతిని కోరుకునేవాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు’ అంటూ పొగడ్తలు గుమ్మరించారు. ఈ సందర్భంగా భారత్– పాక్ మధ్య జరిగిన ఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. నాలుగు రోజు ల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే.. ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవని.. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలే వారు కాదంటూ అప్రస్తుత వ్యాఖ్యానాలు చేసి.. షరీఫ్ ఇప్పుడు విమర్శలు ఎదుర్కొంటున్నారు.

# చైనా.. ప్రపంచానికే గురిపెట్టింది

## నియంత్రణకు భారత్ మాతో కలిసిరావాలి - అమెరికా ఆర్థిక మంత్రి బెసెంట్ కీలక వ్యాఖ్యలు



రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో ఓవైపు భారత్‌పై సుంకాల మోత మోగించిన అమెరికా.. చైనా విషయంలో మాత్రం మన సాయం కోరుతోంది. అరుదైన ఖనిజాలపై బీజింగ్ నియంత్రణను ఎదుర్కొనేందుకు భారత్, ఐరోపా మద్దతు కావాలని ఆశిస్తోంది. ఈమేరకు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో ఎక్కడా దొరకని అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఇటీవల చైనా నియంత్రణలు విధించింది. ఇకపై విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. దీనిపై తాజాగా స్కాట్ బెసెంట్ స్పందించారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. “ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ. ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టింది. మేం అలా జరగనివ్వం. బీజింగ్ దూకుడును మేం అడ్డుకుంటాం. ఇందుకోసం ఇప్పటికే మిత్రదేశాలను సంప్రదిస్తున్నాం. చైనాను ఎదుర్కొనేందుకు మాకు భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలి” అని ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా మంత్రి వెల్లడించారు. అమెరికా ప్రపంచశాంతిని కోరుకుంటుంటే. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు.

అరుదైన ఖనిజాలపై చైనా నియంత్రణ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు కోపం తెప్పించింది. దీంతో బీజింగ్‌పై 100శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అవి నవంబరు 1నుంచిగానీ, అంతకుముందునుంచిగానీ అమల్లోకి వస్తాయని తెలిపారు. దీంతోపాటు చైనాకు అమెరికా సంస్థలు ఎగుమతి చేసే కీలక సాఫ్ట్‌వేర్లపైనా నియంత్రణ విధిస్తామని వెల్లడించారు.

**వంటనూనె వ్యాపారం రద్దు దిశగా..**

చైనాతో అమెరికా వాణిజ్య యుద్ధం నానాటికీ ముదురుతోంది. ఇప్పటికే ఇరుదేశాలు నౌకలపై పరస్పరం ప్రత్యేక ఫీజులను విధించుకున్నాయి. తాజాగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. బీజింగ్ వంటనూనె సంబంధిత వ్యాపారాల రద్దుకు యోచిస్తున్నట్టు తెలిపారు. అమెరికా రైతులనుంచి చైనా ఉద్దేశపూర్వకంగానే సోయాబీన్లను కొనుగోలు చేయడం లేదని ట్రంప్ ఆరోపించారు. ఇది ఆర్థిక ఉద్రిక్తతలను పెంచే చర్యగా అభివర్ణించారు. దీనికి ప్రతిగా చైనాతో వంట నూనె సంబంధిత వాణిజ్యాన్ని నిలిపివేయాలనుకుంటున్నట్టు తెలిపారు. ఆ దేశ వంట నూనె తమకు అక్కర్లేదని పేర్కొన్నారు.

**బ్రిక్స్ కూటమి.. డాలర్స్‌పై దాడే:**

ఈ సందర్భంగా బ్రిక్స్ కూటమిపై ట్రంప్ మరోసారి విమర్శలు గుప్పించారు. డాలర్‌పై దాడి చేసేందుకే ఆ కూటమి ఏర్పడిందని విమర్శించారు. బ్రిక్స్‌లో ఉండాలనుకునే దేశాలపై టారిఫ్‌లు విధిస్తామని మరోసారి హెచ్చరించారు. ప్రస్తుతం ఆ కూటమి విచ్ఛిన్నమవుతోందని విమర్శించారు.

# హత్యలు దాచేందుకే.. ఆపరేషన్ మూవ్ ఎర్త్

**- రెండేళ్లపాటు ట్రక్కుల్లో మృతదేహాల తరలింపు**

**- సిరియా మాజీ అధ్యక్షుడిపై రాయిటర్స్ కథనం**



సాయుధ తిరుగుబాటు కారణంగా అధ్యక్ష పదవి కోల్పోయిన బషర్ అల్ అసద్ సిరియా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఎన్నో అకృత్యాలకు పాల్పడినట్టు పలు కథనాలు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ అదేతరహా కథనాన్ని ప్రచురించింది. అసద్ హయాంలో జరిగిన హత్యలను దాచిపెట్టేందుకు రెండేళ్లపాటు మృతదేహాలను ట్రక్కుల్లో తరలించారని వెల్లడించింది. మిలిటరీ సహాయంతో అందుకోసం రహస్య ఆపరేషన్ నిర్వహించిందని పేర్కొంది. సిరియాలో అతి పెద్ద సామూహిక సమాధుల్లో ఒకటైన కుతైఫానుంచి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎడారి ప్రాంతానికి మృతదేహాలను తరలించారని ఆ కథనం వెల్లడించింది. దానికి ‘ఆపరేషన్ మూవ్ ఎర్త్’ అని పేరు పెట్టారని, 2019 నుంచి 2021 వరకు ఈ తరలింపు జరిగిందని పేర్కొంది. అసద్ ప్రభుత్వ హత్యలను కప్పిపుచ్చడం, విమర్శలు ఎదుర్కొంటున్న వేళ.. అతడి ప్రభుత్వ ఇమేజ్‌ను పెంచే ఉద్దేశంతో దీనిని నిర్వహించారు. ఆ తరలింపులో పాల్గొన్న వ్యక్తులు వెల్లడించిన వివరాలు, ఉపగ్రహ చిత్రాల ఆధారంగా ఈ ఆపరేషన్ వెలుగులోకి వచ్చిందని తెలిపింది. ఈ దారుణాల గురించి ప్రస్తుత ప్రభుత్వానికి వెల్లడించినట్టు తన కథనంలో రాసుకొచ్చింది.

అసద్ ప్రభుత్వం గురించి ఈ తరహా వార్తలు రావడం ఇదే తొలిసారి కాదు. అతడి హయాంలో చేపట్టిన ‘మిషినరీ ఆఫ్ డెత్’ ఘోరాల్లో 2013నుంచి లక్షమందికి పైగా కనిపించకుండా పోయారని, చనిపోయేవరకు వారిని చిత్రవధ చేశారని గతంలో యూఎస్‌కు చెందిన యుద్ధ నేరాల మాజీ రాయబారి స్టీఫెన్ రాప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. తమకు వ్యతిరేకంగా పని చేసిన వారిని రహస్య పోలీసులు డమాస్కస్ శివార్లలోని ప్రత్యేక ప్రదేశానికి తరలించేవారని.. అక్కడ వారికి ఆహారం పెట్టకుండా హింసించి.. హత్య చేసేవారని ఆయన పేర్కొన్నారు.

మృతదేహాలను కంటైనర్లు, ట్రక్కుల్లో ఇతర ప్రదేశాలకు తరలించి సామూహికంగా పూడ్చిపెట్టేవారని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేకులను హత్య చేయడానికి రసాయన ఆయుధాలను సైతం ఉపయోగించేవారన్నారు. ఈ వ్యవస్థలో వేలాది ప్రజలు పని చేసేవారని అన్నారు. ఇక అసద్ పాలనలోని అధికారులు సైతం కర్కశంగా వ్యవహరించేవారని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఖైదీలను తీసుకెళ్లి తన పెంపుడు సింహానికి ఆహారంగా వేసేవారట. తనకు ఎదురుతిరిగిన వారందరికీ ఇదే శిక్ష. గత ఏడాది అసద్ ప్రభుత్వం కూలిపోయిన సంగతి తెలిసిందే దాంతో అతడు రష్యాకు పారిపోయి, ఆశ్రయం పొందుతున్నారు.

# మళ్లీ.. భగ్గుమన్న సరిహద్దు

## పాక్.. ఆఫ్ఘాన్‌లమధ్య రాజుకుంటున్న ఘర్షణలు



పాకిస్థాన్– అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాల మధ్య మళ్లీ ఘర్షణలు మొదలయ్యాయి. ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే అఫ్గాన్ సైన్యం దాడులకు పాల్పడిందని పాక్ అధికారులు ఆరోపించారు. అఫ్గాన్ దాడులకు తాము ప్రతిదాడులు చేశామని, దాని ట్యాంకులను, సైనిక పోస్టును దెబ్బతీశామని స్థానిక మీడియాతో పాక్ భద్రతాధికారులు పేర్కొన్నారు. అఫ్గాన్‌లో ఖోస్ట్ ప్రావిన్స్‌లోని డిప్యూటీ పోలీసు ప్రతినిధి తాహిర్ అహర్ కూడా ఈ ఘర్షణలను ధ్రువీకరించారు. పాక్ ప్రభుత్వ మీడియా ప్రకారం.. ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే అఫ్గాన్ దళాలు, తెహ్రీక్–ఇ–తాలిబన్ పాకిస్థాన్ సంయుక్తంగా తమ భూభాగంలోని పోస్టులపై కాల్పులు జరిపారని పేర్కొంది. దీనికి పాక్ దళాలనుంచి బలమైన ప్రతిస్పందన వచ్చిందని తెలిపింది. టీటీపీకి చెందిన విశాలమైన శిక్షణ కేంద్రాన్ని ధ్వంసం చేశామని పాక్ భద్రతాధికారులు తెలిపారు..

**మధ్యవర్తిత్వానికి సిద్ధం: జేయూఐ-ఎఫ్ చీఫ్**

పాక్– అఫ్గాన్ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఘర్షణలపై ‘జమైత్ ఉలేమా– ఈ– ఇస్లాం– ఫ్లజ్ పార్టీ చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహమాన్ స్పందించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు మధ్యవర్తిత్వం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. గతంలో పాక్– అఫ్గాన్ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో తాను కీలక పాత్ర పోషించానన్నారు. ఇప్పుడు కూడా తాను అది చేయగలనని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించి అఫ్గాన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని, ఈ సమస్యను పరిష్కరించుకోవాలని వారు కూడా భావిస్తున్నారని వెల్లడించారు. ఇరుదేశాలు సంయమనం పాటించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# భూమిపైకి రాలుతున్న స్టార్‌లింగ్ ఉపగ్రహాలు

## భూకక్ష్య భద్రతకు ముప్పు అంటోన్న ఖగోళవేత్తలు



స్టార్‌లింక్ ఉపగ్రహాలు తరచూ భూవాతావరణంలోకి పడిపోతుండడంపై ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీటివల్ల భూ కక్ష్య భద్రతకు ముప్పు కలిగించే ఖగోళ వ్యర్థాల చైన్ రియాక్షన్ ఉండే అవకాశం ఉందని స్మిత్సోనియన్ ఖగోళ శాస్త్రవేత్త జోనాథన్ మెక్ డోవెల్ వెల్లడించారు. ప్రస్తుతం రోజుకు ఒకటి నుంచి రెండు స్టార్‌లింక్ ఉపగ్రహాలు భూ వాతావరణలోకి ప్రవేశిస్తున్నాయని.. ముందుముందు భూమిపై రాలిపోతున్న స్టార్ లింక్ ఉపగ్రహాల సంఖ్య రోజుకు 5వరకు పెరగవచ్చని తెలిపారు. భవిష్యత్తులో స్పేస్‌ఎక్స్. అమెజాన్ చేపట్టిన ప్రాజెక్ట్ కైపర్, చైనాకు చెందిన మరిన్ని ఉపగ్రహాలు కక్ష్యలోకి ప్రవేశించడంతో వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం కక్ష్యలో 8 వేలకుపైగా స్టార్ లింక్ ఉపగ్రహాలు ఉన్నాయని.. చైనా మరో 20 వేల ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెడుతుందనే అంచనా వేస్తున్నట్టు తెలిపారు. స్టార్ లింక్ ఉపగ్రహ జీవిత కాలం దాదాపు ఐదునుంచి ఏడేళ్లు ఉంటుందని.. అనంతరం వాటంతటవే కక్ష్యనుంచి తొలగి భూమిపై రాలిపోతాయన్నారు. ఒక్కోసారి ఉపగ్రహాలలోని వ్యవస్థల్లో తలెత్తే వైఫల్యాలు లేదా సౌర కార్యకలాపాల వల్ల కూడా అవి పడిపోతాయన్నారు.

అయితే ఖగోళంలో ఇలాంటి ఉపగ్రహాలు, రాకెట్ శకలాల సంఖ్య పెరగడం వల్ల అంతరిక్ష వ్యర్థాలు ఎక్కువై.. కెస్లర్ సిండ్రోమ్ అనే చైన్ రియాక్షన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్త జోనాథన్ మెక్ డోవెల్ ఆందోళన వ్యక్తంచేశారు. దీనివల్ల కక్ష్యలో ఉన్న ఇతర ఉపగ్రహాలు ఢీకొనే అవకాశం ఉంటుందని.. ఖగోళ వ్యర్థాల చైన్ రియాక్షన్, సౌర కార్యకలాపాలపై ప్రభావం ఉంటుందన్నారు. మరోవైపు స్టార్‌లింక్ తరచూ కక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం వల్ల అంతరిక్ష ట్రాఫిక్ ఏర్పడి.. మానవాళికి పెద్ద సవాల్‌గా మారుతుందన్నారు. రాబోయే పదేళ్లలో మస్క్ సంస్థ మరో పదివేల ఉపగ్రహాలను ప్రయోగించే అవకాశముందని ఉందని అంచనా వేశారు.

# టాప్‌లో ఆఫ్గాన్ ప్లేయర్లు

**◆ ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల**

ఒకప్పుడు అఫ్గానిస్తాన్ క్రికెట్ జట్టు అంటే..ఇతర టాప్ జట్లకు లెక్కే ఉండేది కాదు. అయితే తమ జట్టును సీరియస్‌గా తీసుకోవాలని ఇటీవల కొన్ని మాచ్‌ల్లో సంచలన విజయాలతో అఫ్గానిస్తాన్ ప్రత్యర్థి జట్లులకు హెచ్చరికలు జారీ చేసింది. అంతేకాక తాజాగా ఐసీసీ ర్యాంకింగ్స్ లో కూడా టాప్‌లోకి ఆ జట్టు ప్లేయర్లు దూసుకెళ్లారు. అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్ రషీద్‌ఖాన్ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్ లో అగ్రస్థానాన్ని తిరిగి దక్కించుకున్నాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను అఫ్గాన్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఆ విజయం రషీద్ కీలకపాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి 11 వికెట్లు పడగొట్టిన రషీద్ ఖాన్.. రెండో వన్డేలో ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఫలితంగా బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలు మెరుగుపర్చుకుని దక్షిణాఫ్రికా ప్లేయర్ కేశవ్ మహరాజ్‌ను వెనక్కినెట్టి టాప్‌లో నిలిచాడు. అలానే అఫ్గాన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ ఏకంగా 19 స్థానాలు ఎగబాకి 21వ ర్యాంకులో నిలిచాడు. అతడు బంగ్లా సిరీస్‌లో ఏడు వికెట్లు సాధించాడు. అజ్మతుల్లాకు వన్డే కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు ఇదే కావడం గమనార్హం. మరోవైపు, వన్డే ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో సికిందర్ రజా (జింబాబ్వే)ను వెనక్కి నెట్టి ఒమర్జాయ్ అగ్రస్థానం సాధించాడు.

ఇక వన్డే బ్యాటింగ్ ర్యాంకుల విషయానికొస్తే.. టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాప్‌లో కొనసాగుతున్నాడు. అలానే అఫ్గాన్ బ్యాటర్ ఇబ్రహీం జాద్రాన్ ఎనిమిది స్థానాలు



మెరుగుపర్చుకుని రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. ఓ అఫ్గాన్ బ్యాటర్ టాప్ 2 నిలవడం ఇదే మొదటిసారి. బంగ్లాపై మూడు మ్యాచ్‌ల్లో జద్రాన్ 213 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. ఇక, రోహిత్ శర్మ, బాబర్ అజామ్, విరాట్ కోహ్లీ వరుసగా మూడు, నాలుగు, ఐదు ర్యాంకుల్లో నిలిచారు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ టాప్-10లో ఉన్నారు. జైస్వాల్ రెండు స్థానాలు మెరుగై ఐదో ర్యాంకు దక్కించుకున్నాడు. పంత్ ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. మొత్తంగా అఫ్గానిస్తాన్ ప్లేయర్లు అదరగొట్టారు.



# భారత్‌లో కామన్వెల్త్ క్రీడలు

**- ఎగ్జిక్యూటివ్ బోర్డు సిఫార్సు**

భారత్ వేదికగా కామన్వెల్త్ క్రీడలు 2030 జరగనున్నాయి. ఈ క్రీడల నిర్వహణకు అహ్మదాబాద్‌ను ఎంపిక చేయాలని కామన్వెల్త్ స్పోర్ట్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సిఫార్సు చేసింది. ఇందుకు సంబంధించి నవంబర్ 26న జరిగే బోర్డు జనరల్ అసెంబ్లీలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపింది. 2030 కామన్వెల్త్ క్రీడల నిర్వహణకు నైజీరియాలోని అబుజా సైతం పోటీపడుతోంది. ఎగ్జిక్యూటివ్ బోర్డు మాత్రం అహ్మదాబాద్‌ను సిఫార్సు చేస్తున్నట్లు ప్రకటించింది. అన్ని అనుకున్నట్లు జరిగితే.. కామన్వెల్త్ గేమ్స్కు భారత్ రెండోసారి ఆతిథ్యమివ్వనుంది. గతంలో 2010లో ఢిల్లీ వేదికగా ఈ క్రీడాపోటీలు జరిగాయి.

**గర్వించదగిన విషయం అమిత్ షా**

కామన్వెల్త్ క్రీడలు భారత్లో జరగనుండడంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందిం చారు. అహ్మదాబాద్‌లో నిర్వహించేందుకు కామన్వెల్త్ అసోసియేషన్ ఆమోదం తెలపడం గర్వించదగిన విషయమన్నారు. ప్రపంచ క్రీడా పటంలో భారతను ఉంచడానికి ప్రధాని మోదీ చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఇది నిదర్శనమన్నారు.




## తొలి టెస్టులో
# దక్షిణాఫ్రికాపై పాక్ విజయం

పాకిస్తాన్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరిగిన మొదటి టెస్టు మ్యాచ్‌లో పాక్ జట్టు విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 378 పరుగులు చేయగా దక్షిణాఫ్రికా 269 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో పాక్ 167 పరుగులకు ఆలౌట్ అయింది. 276 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన దక్షిణాఫ్రికా జట్టు 183 పరుగులకే కుప్పకూలింది. బ్రెవిస్ 54, రికెట్సన్ 45 పరుగులు చేశారు. పాక్ 93 పరుగులతో విజయం సాధించింది. షాహిన్ అఫ్రీది, నొమన్ అలీ చెరో నాలుగు వికెట్లు తీసి విజయంలో కీలకపాత్ర వహించారు.

## న్యూజిలాండ్, పాక్ మ్యాచ్ వర్షార్పణం

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో బుధవారం న్యూజిలాండ్, పాక్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ వర్షార్పణం అయింది. వర్షంతో మ్యాచ్‌ను 31 ఓవర్లకు కుదించగా న్యూజిలాండ్ 31 ఓవర్లలో 133/9 పరుగులు చేసింది. పాక్ జట్టు లక్ష్య ఛేదనలో 6.4 ఓవర్లలో 34 పరుగులు చేసిన దశలో మళ్లీ వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మాచ్ రద్దు చేసి చెరో పాయింట్ ఇచ్చారు.

# మహిళల వన్డే వరల్డ్ కప్..
# భారత్ మహిళా జట్టుకు మరో దెబ్బ

ఉమెన్స్ వరల్డ్ కప్ 2025లో టీమిండియాకు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఈ టోర్నీ ప్రారంభంలో శ్రీలంక, పాకిస్థాన్ మీదుగా వరుస మ్యాచ్‌లు నెగ్గిన భారత్ మంచి ఫామ్‌లో ఉన్నట్లు కనిపించింది. ఆ తర్వాత సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా చేతుల్లో భారత్ ఘోర ఓటమిని చవిచూసింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో టీమిండియా ఈజీగా గెలవాల్సింది. అయితే కొన్ని పొరపాట్ల కారణంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఆస్ట్రేలియా చేతిలో ఓటమితో దెబ్బతిన్న భారత్‌కు మరో ఎదురు దెబ్బ తగిలింది. తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన ఆ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజ్‌ల్లో 5 శాతం కోత విధించారు. నిర్దేశిత సమయానికి భారత బౌలర్లు ఓ ఓవర్ వెనుకబడి ఉండటంతో ఐసీసీ ఈ జరిమానా విధించింది. ఐసీసీ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో ఆర్టికల్ 2.22 నిబంధన ప్రకారం నిర్దేశిత సమయంలోకా పూర్తి చేయని ప్రతి ఓవర్‌కు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజ్‌లో 5 శాతం కోత విధిస్తారు. ఆ నిబంధన ప్రకారమే ఆస్ట్రేలియాతో జరిగిన




మ్యాచ్‌లో భారత్ స్లో ఓవర్ వేయడంతో ప్లేయర్ల ఫీజుల్లో కోత పడింది. ఇదిలా ఉంటే, ప్రస్తుత ప్రపంచ కప్ 2025లో భారత్ తమ తదుపరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ అక్టోబర్ 19న ఇండోర్‌లో జరుగనుంది. ఆ తర్వాత మ్యాచ్ అక్టోబర్ 23న న్యూజిలాండ్‌తో ఆడనుంది. ఈ రెండు జట్ల నుంచి భారత్‌కు తీవ్ర పోటీ తప్పదు. సెమీస్‌కు వెళ్లాలంటే..ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి. ఇప్పటికే ఈ టోర్నీలో భారత్ నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా జట్లు తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. భారత్ తర్వాత ఐదో స్థానంలో న్యూజిలాండ్ ఉంది.

# ఆసీస్ టూర్ వేళ టీమిండియాకు బిగ్ షాక్

**◆ గాయంతో శివం దూబే దూరం**

ఆసియా కప్ 2025 ట్రోఫీ గెలుపు, వెస్టిండీస్‌పై టెస్టు సిరీస్ క్లీన్ స్వీప్‌తో భారత్ మంచి జోష్ లో ఉంది. ఇక ఆస్ట్రేలియాలో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లను భారత్ గెలవాలని పట్టుదలతో ఉంది. అది అంత ఈజీ కాకపోయినా ప్రస్తుతం టీమిండియా ఉన్న ఫామ్ చూస్తే..సాధ్యం కావచ్చు అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇలా ఆసీస్‌తో జరగబోయే కీలకమైన టీ20 సిరీస్‌కు టీమిండియా సన్నద్ధమవుతున్న సమయంలో భారత్‌కు బిగ్ షాక్ తగిలింది. టీమిండియా ఆల్‌రౌండర్ శివమ్ దూబే గాయం కావడంతో క్రికెట్ ఫ్యాన్స్‌తో ఆందోళన వ్యక్తమవుతుంది. అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌కు కొన్ని రోజుల ముందు ఈ స్టార్ ఆటగాడు గాయంతో ఇబ్బంది పడటం.. జట్టు వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. శివమ్ దూబే వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నాడని సమాచారం. రంజీ ట్రోఫీ 2025లో భాగంగా ముంబై జట్టు జమ్మూ కాశ్మీర్‌తో శ్రీనగర్‌లో ఆడే తొలి మ్యాచ్‌కు కూడా శివమ్ దూబే అందుబాటులో ఉండటం లేదు. వాస్తవానికి రంజీ మ్యాచ్ కోసం ముంబై జట్టుతో కలిసి దూబే శ్రీనగర్‌కు వెళ్లాడు. అయితే అక్కడి తీవ్రమైన చల్లని వాతావరణం దూబే వెన్నునొప్పి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో వైద్య బృందం వెంటనే విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇవ్వడంతో దూబే మంగళవారం (అక్టోబర్ 14) ముంబైకి తిరిగి వచ్చినట్లు ముంబై క్రికెట్ అసోసియేషన్ వర్గాలు ధ్రువీకరించాయి. అక్టోబర్ 19 నుంచి ఆసీస్‌తో మూడు వన్డేలు, ఆ తర్వాత టీ20 సిరీస్ జరగనుంది. 2026 టీ20 ప్రపంచ కప్ సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్ అత్యంత కీలకం. ఇలాంటి సమయంలోనే దూబే గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. అయితే టీ 20 సిరీస్ ప్రారంభానికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.



చైతన్య రథం
సినిమా
గురువారం 16 అక్టోబర్ 2025 

# రావు బాలసరస్వతి అస్తమయం



తెలుగులో తొలి నేపథ్య గాయని రావు బాలసరస్వతి (97) కన్నుమూశారు. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. 1928లో జన్మించిన బాలసరస్వతి తన ఆరేళ్ల వయసు నుంచే పాడటం ప్రారంభించారు. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగువారికి పరిచయమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు ఆలపించారు.

బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి. చిన్నప్పటి నుంచే పాటలు పాడటంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది. 'సతీఅనసూయ ధ్రువవిజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతోపాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. తనకు పాట అంటే ప్రాణమని పలు ఇంటర్వ్యూల్లో తెలిపారు. అయితే వివాహం అయ్యాక పాటకు దూరమయ్యారు. మళ్లీ 1974లో భర్త మరణానంతరం పాడటం ప్రారంభించారు. దక్షిణాదిలో తొలి నేపథ్య గాయనిగా తెలుగు సినిమాకు లలిత సంగీతాన్ని పరిచయం చేసింది బాలసరస్వతినే. తొలి తెలుగు సోలో గ్రామ్‌ఫోన్ రికార్డు కూడా ఆమెదే.

"నా జీవితం ఓ అసంపూర్ణ కీర్తన. పాడుతూ పాడుతూ మధ్యలోనే ఆగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డు. మరో జన్మంటూ ఉంటే గాయనిగానే పుడతాను ఈసారి మాత్రం పెళ్లి, పాట.. ఈ రెండింటిలో ఏది కావాలని అడిగితే పాటే కావాలంటాను. పాటతోనే నా జీవితమంటాను" అని బాలసరస్వతి గతంలో ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

# ఎస్‌వైజీ.. నాకెంతో కీలకం



సాయి దుర్గా తేజ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా సినిమా 'సంబరాల ఏటిగట్టు'. ఐశ్వర్యా లక్ష్మి హీరోయిన్. పీరియాడికల్ కథాంశంతో రోహిత్ కెపి ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌ను బుధవారం నిర్వహించారు. చిత్ర బృందంతోపాటు దర్శకుడు దేవ కట్టా, వశిష్ఠ పాల్గొన్నారు. సాయి తేజ్ మాట్లాడుతూ.. "బ్రో" తర్వాత ఖరారైన రెండు సినిమాలు ఆగిపోయాయి. తర్వాత 'సంబరాల ఏటిగట్టు'లో నటించే అవకాశం వచ్చింది. ఈ చిత్రం నాకెంతో కీలకం. దీని కోసం నా శాయశక్తులా కృషి చేశా. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని అనుకుంటున్నా. మీ అంచనాలు అందుకునేలా కష్టపడుతున్నాం. అందరికన్నా ఎక్కువగా ప్రొడక్షన్ డిజైనర్ గాంధీ ఎక్కువ ఖర్చు పెట్టిస్తున్నారు (నవ్వుతూ)" అని పేర్కొన్నారు. అతిథులైన దర్శకుల గురించి మాట్లాడుతూ.. "నేను అద్భుతమైన పెర్ఫామెన్స్ ఇచ్చిన సినిమా 'రిపబ్లిక్'. దాన్ని దేవ కట్టా తెరకెక్కించారు. వశిష్ఠ నా స్కూల్ ఫ్రెండ్. అందుకే వీరిద్దరిని ఈ ఈవెంట్‌కు ఆహ్వానించా" అని తెలిపారు.

## బీస్ట్‌మోడ్‌లో సాయితేజ్..

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు రోహిత్ కేపి తెరకెక్కిస్తున్న భారీ చిత్రమే "సంబరాల ఏటిగట్టు". అనౌన్స్‌మెంట్ నుంచే సాలిడ్ హైప్ సొంతం చేసుకున్న చిత్రంనుంచి మేకర్స్ సాయి తేజ్ పుట్టినరోజు కానుకగా విడుదల చేసిన సాలిడ్ గ్లింప్స్ అదిరే లెవెల్లో ఉంది. సినిమా గ్లింప్స్‌లో సాయి తేజ్ తన ఉగ్రరూపం చూపించాడు. బీస్ట్ మోడ్‌లో దర్శకుడు అతన్ని ప్రెజెంట్ చేస్తే తనపై చూపించిన ప్రతీ షాట్ తాలూకా టేకింగ్ నెక్స్ట్ లెవెల్లో ఉందని చెప్పి తీరాలి. అంతేకాకుండా సినిమాకి పెట్టిన ఖర్చు కూడా భారీ విజువల్స్‌తో సాలిడ్‌గా కనిపిస్తుంది. ఈ గ్లింప్స్‌తో అంచనాలు మరింత ఎక్కువవ్వడమే కాదు, సాయితేజ్ నుంచి నెక్స్ట్ లెవెల్ ట్రీట్ అని చెప్పొచ్చు.

# నేను ఊహించిన ట్రోల్సే



'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్. ఇటీవలే తన ప్రియుడుమిలింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదుర య్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి.తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లిచేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు."టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణ యాన్ని మిలింద్‌కు తెలిపినప్పుడు అంగీక రించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నా మని విమర్శలు వస్తాయన్నాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజలగురించి పట్టించుకోను. ఇక నా పెళ్లితంతు మొత్తం సంప్రదాయం గా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే బాధపడేదాన్ని. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉంది" అని అవికా అన్నారు.

ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసు కోవడంపైవచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈ రోజుల్లో కనీసం 50మంది ఫోటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి జరగడం లేదన్నారు. అందరి పెళ్లిళ్ల లో ఇలాంటివి కామన్ అన్నారు. అవికా మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక ఓ హిందీ రియాలిటీ షోలో సెప్టెంబర్ 30న వీరి వివాహం జరిగిన విషయం తెలిసిందే.

# మనశ్శాంతిని మించినది లేదు



జీవితంలో డబ్బు, కీర్తి, విజయానికి మించినది మరొకటి ఉందని బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ అన్నారు. తాజాగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మనిషికి మనశ్శాంతి ముఖ్యమన్నారు. తాను నిరంతరం ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. 'మీ కుమార్తె నితారకు డబ్బు ప్రాముఖ్యతను నేర్పించాలనుకుంటున్నారా..?' అని అడిగినప్పుడు.. దాని గురించి నేర్పించాల్సిన అవసరం లేదని అక్షయ్ తెలిపారు. "ప్రతిఒక్కరూ డబ్బు విలువను వారికి వారు తెలుసుకోవాలి. ఒకరు నేర్పితే వచ్చేది కాదు. అందరూ దాని కోసమే పని చేస్తుంటారు. అది సాధారణమైన అంశం. డబ్బు ముఖ్యమైనదే అయినప్పటికీ మనశ్శాంతి దాని కంటే గొప్పది. ఈ రెండింటిలో ఒకదాన్ని ఎంచుకోమంటే నేను మనశ్శాంతినే ఎంచుకుంటాను" అని అక్షయ్ తెలిపారు. ఇక సినిమాల విషయానికొస్తే.. తెలుగులో సూపర్ హిట్ అయిన 'సంక్రాతికి వస్తున్నాం'ను హిందీలో అక్షయ్ రీమేక్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తెలుగులో దీనికి నిర్మాతగా వ్యవహరించిన దిల్ రాజు బాలీవుడ్‌లోనూ ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రస్తుతం ఈ హీరో నటించిన 'భూత్ బంగ్లా' విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రియదర్శన్ దర్శకత్వంలో హారర్ కామెడీ చిత్రంగా ఇది రూపొందింది.

# నేనైతే అలాగే ఆలోచిస్తా..



దాదాపు రెండు దశాబ్దాల తర్వాత తిరిగి నటిగా మరోసారి బుల్లితెర ప్రేక్ష కుల ముందుకువచ్చారు కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ. 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2'తో ప్రేక్షకులను అలరిస్తు న్నారు. ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన పని గంటల అంశంపై తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నిర్మాతల కోణంలో ఎప్పుడూ ఆలోచిస్తూ ఉండాలని సూచించారు. బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పని గంటల కారణంగా రెండు భారీ ప్రాజెక్టుల నుంచి వైదొల గారన్న వార్తలు వైరలవుతోన్న విషయం తెలిసిందే. ఈ విషయంపై స్మృతి ఇరానీ స్పందించారు. అది పూర్తిగా దీపిక వ్యక్తి గత సమస్య అన్నారు. తాను మాత్రం ఎప్పుడూ నిర్మాతలకు లాభాలు రావాలని అంకితభావంతో పనిచేస్తానని స్మృతి తెలి పారు. "పని గంటల గురించి గత కొన్ని రోజులుగా చాలా వార్తలే వింటున్నాను. కొందరు దీన్ని వివాదాస్పద అంశంగా మార్చడా నికి మాత్రమే మాట్లాడుతున్నారు. కానీ, నేను దీన్ని పెద్ద అంశంగా మార్చి దాని గురించి మాట్లాడి వివాదాల్లో చిక్కుకునేంత అమాయకురాలిని కాదు. నేను సీరియల్లో నటిస్తున్న సమయంలోనే ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చాను. ఆ సమ యంలో కూడా నిర్మాతల దృష్టి కోణంలో ఆలోచించా. వారికి న్యాయం చేయాలనే కష్టపడి పనిచేశాను. నిర్మాతలకు లాభాలు రావాలని కోరుకోవడం ఒక నటిగా నా బాధ్యత" అన్నారు. "నటి కావడం, రాజకీయాల్లోకి రావడం, తల్లిగా పిల్లల సంరక్షణ చూసుకోవడం ఇవన్నీ పూర్తిగా నా ఎంపికలే. అందుకే వీటన్నిటిపై ఒకేరకమైన బాధ్యతతో వ్యవహరించాలి. అన్నిటికీ సమ ప్రాధాన్యమివ్వాలి. నిర్మా తల వైపునుంచి నేను ఆలోచించలేక పోతే.. వాళ్లు భారీ నష్టాన్ని చూడాల్సి ఉంటుంది. వాళ్లను అర్థం చేసుకోకుండా నేను ఈరోజు షూట్‌కు రాలేను అని చెబితే.. ఆరోజు 120 మందికి జీతం చెక్కు అందదు. నా మూలంగా 120 కుటుంబాలకు అన్యాయం జరిగినట్లవు తుంది. అందుకే నేనెప్పుడూ అలా ఉండను. భిన్నంగా ఆలోచిస్తుంటాను" అని స్మృతిఇరానీ పేర్కొన్నారు.

# దిమ్మతిరిగే బ్లాస్టింగ్ సర్‌ప్రైజట



నందమూరి బాలకృష్ణ హీరోగా బ్లాక్‌బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న చిత్రమే అఖండ 2 తాండవం. భారీ హైప్‌వున్న సినిమాని బోయపాటి శ్రీను ఏమాత్రం తగ్గకుండా తెరకెక్కిస్తున్నట్లు ఆల్రెడీ టాక్ ఉంది. అంతేకాకుండా చాలా రోజులు నుంచి టాలీవుడ్‌లో నెలకొన్న సెకండాఫ్ కర్స్‌కి అఖండ-2 సమాధానం చెప్తుందనే టాక్ లేకపోలేదు. అయితే ఇప్పుడు మరో క్రేజీ న్యూస్ సినిమాపై వినిపిస్తుంది. ఈ సినిమాలో అఖండ రోల్‌పై ఆడియెన్స్‌కి థియేటర్స్‌లో దిమ్మతిరిగే బ్లాస్టింగ్ సర్‌ప్రైజ్‌ని బోయపాటి ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. 'తాండవం' అనే పదం ఎందుకు పెట్టారో దానితో బాలయ్య తాండవం ఆడితే ఎలా ఉంటుందో చూపించేదే ఆ సర్ప్రైజ్ అని అంటున్నారు. మరీ ఎక్కువ డీటెయిల్ వదిలితే ఎగ్జైట్మెంట్ పోతుంది కానీ బాలయ్య, పరమశివుని తాండవం మాత్రం ఆడియెన్స్‌ని ఒక ట్రాన్స్‌లోకి తీసుకెళ్లిపోవడం గ్యారెంటీ అట. మరి ఇదే కానీ జరిగితే పాన్ ఇండియా లెవెల్లో సినిమా దుమ్ము లేపడం గ్యారెంటీ.